1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
మంగళవారం | 02 జూలై 2024 | www.navatelangana.com

కుళ్ళిపోయిన కోడిగుడ్లతో విద్యార్థులకు ఆహారం

ఉడికి ఉడకని భోజనంతో విద్యార్థులకు అవస్థలు
టీఎస్ రెసిడెన్సి బాయ్స్ హాస్టల్ ని కలెక్టర్ విజిట్ చేయాలి
ఎస్ఎఫ్ఐ జిల్లా బాధ్యులు జగన్



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపల్ పరిధిలోగల టీఎస్ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా బాధ్యులు జగన్ అన్నారు. తూప్రాన్ రెసిడెన్షియల్ బాయ్స్ హాస్టల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ బాయ్స్ హాస్టల్లో కుళ్ళిపోయిన కోడిగుడ్లు, ఉడికి ఉడకని భోజనంతో విద్యార్థులకు ఆహారం వడ్డిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్ల చారుతో విద్యార్థులకు భోజనం పెట్టడం వల్ల మొత్తం భోజనం తినకుండా పారేస్తున్నారన్నారు. కుళ్లిపోయిన కూరగాయలతో వంట చేస్తున్నారని, విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన ఉన్నతాధికారులను కోరారు. రెసిడెన్షియల్ హాస్టల్‌ను కలెక్టర్ తనిఖీ చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో హాస్టల్ ముందు ఆందోళనకు దిగుతామని జగన్ హెచ్చరించారు.

కంకర క్రషర్ల నుంచి మాదారం గ్రామాన్ని కాపాడాలి

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని మాధారం కంకర క్రషర్‌లు, క్వారీల నుంచి మాదారం గ్రామాన్ని కాపాడాలని గ్రామ స్తులు సోమవారం మూకుమ్మడిగా గ్రామసభ సోమవా రం నిర్వహించారు. ఓవైపు గ్రామస్తులు కంకర క్రషర్లను, క్వారీలను పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేస్తుండగా మరోవైపు అధికార బృందాలు నూతన క్రషర్ల కోసం టెండ˝ర్ల వ్యవహారాల లాంటి పనులు తల మునక తలమునకలవడం ఏమిటని ప్రశ్ని స్తూ సభన చేపట్టారు. ఈ సమస్యపై మండల జిల్లా అధికార బృందాలను మంగళ˝వారం ప్రత్యేకంగా కలిసి నివేదించినట్లు గ్రామస్తులు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాదారం గ్రామ యువ నేతలు జేఏసీ బృందం నాయకులు సాయమోల్ల విజయ్ గౌడ్ బృందం గ్రామ రైతులు యువకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

భూ రిజిస్ట్రేషన్‌లను నిలిపివేసి గ్రామస్థులకు న్యాయం చేయాలి

తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన కొండాపూర్ ప్రజలు



నవతెలంగాణ-మనోహరాబాద్

దొంగ డాక్యూమెంట్లతో చేస్తున్న భూ రిజిస్ట్రేషన్‌లను నిలిపివేసి గ్రామస్థులకు న్యాయం చేయాలి కొండాపూర్ గ్రామస్థులు తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రామ ప్రజలకు ఉన్న కాస్త ప్రభుత్వ భూములను ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు తీసుకుందని దాంతో తమకు కనీసం ఇల్లు నిర్మించుకోవాలన్నా భూమి లేకుండా పోయిందని గ్రామ శివారులో కారీజు ఖాతాగా ఉన్న భూమిని కొందరు దొంగ డాక్యూమెంట్లను సృష్టించి రిజిస్ట్రేషన్‌లను చేస్తున్నారని దానిని నిలిపివేసి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలంటూ కొండాపూర్ గ్రామ ప్రజలు సోమవారం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం కొండాపూర్ గ్రామానికి సమీపంలోనే సర్వే నంబర్ 144లో 11 ఎకరాల 37 గుంటల భూమి ఉంది. కొన్ని సంవత్సరాలుగా అది రెవెన్యూ రికార్డులలో కారీజు ఖాతాగా ఉంది. దాంట్లో ఇప్పటికే గ్రామ ప్రజలు వాటర్ ట్యాంక్, దేవాలయాన్ని నిర్మించారు. ఈ భూమిలో గ్రామపంచాయతీకి స్థలాన్ని కూడా కేటాయించారు. ఈ భూమిని గ్రామ అవసరాలకు వినియోగించుకునే వారమని తెలిపారు. కారీజు ఖాతాగా ఉన్న భూమిపై కొందరు కన్నేసి అట్టి భూమిని ఫేక్ డాక్యూమెంట్లను సృష్టించి అక్రమంగా రిజిస్ట్రేషన్‌లు చేస్తున్నట్టు గ్రామ ప్రజలు ఆరోపించారు. తమకు ఉన్న కొద్ది పాటి ప్రభుత్వ భూములను కూడా ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటు కోసం తీసుకుందని ఇక తమకు ఎలాంటి భూములు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇల్లు కట్టుకునేందుకు కూడా స్థలం లేదని గ్రామానికి సమీపంలో ఉన్న భూమిని కొందరు ఆక్రమించి ప్రహరి గోడను నిర్మిస్తూ రిజిస్ట్రేషన్‌లను చేస్తూ గ్రామ ప్రజలకు అన్యాయం చేస్తున్నారి తెలిపారు. అట్టి భూమి రిజస్ట్రేషన్‌లను నిలిపివేసి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని కొండాపూర్ గ్రామ ప్రజలు తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ ప్రజలు, రైతులు ఉన్నారు.

వెల్దుర్తిలో దొంగల హల్ చల్

తిరుమల వైన్స్‌లో 70 వేల నగదు కాటన్స్ చోరీ
ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి కాయిల్స్ అపహరణ
దుండగులను పట్టుకునేందుకు రెండు టీంల ఏర్పాటు
తూప్రాన్ సీఐ రంగ కృష్ణ

నవతెలంగాణ- వెల్దుర్తి





మండల కేంద్రంలోని పలు దుకాణాల్లో చోరీకి పాల్పడి హల్ చల్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం తెల్లవారుఝామున 3,4 నాలుగు గంటల సమయంలో చోరీ జరిగినట్లు తెలుస్తుందని పలు దుకాణాల యజమానులు వాపోతున్నారు. పలు దుకాణాల యజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తూప్రాన్ సీఐ రంగ కృష్ణ వెల్దుర్తి ఎస్ఐ నవతా గౌడ్‌తో కలిసి చోరీ జరిగిన ప్రాంతాలను పరిశీలించారు. తిరుమల వైన్స్‌కు కన్నం వేసి సీసీ ఫుటేజ్‌లను ధ్వంసం చేసి అందులో ఉన్న రూ.70 వేల నగదు, కాటన్ లను దొంగిలించినట్లు తెలిపారు. శ్రీ సాయి రైస్ మిల్ పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి అందులో ఉన్న కాపర్ వైర్‌ను దొంగలించినట్లు తెలిపారు. భాగ్యలక్ష్మి కిరాణం షాపులో సెటరు ధ్వంసం చేసి దొంగతనానికి యత్నించారు. చందు మొబైల్ షాప్ పక్కన ఉన్న బేకరీ సెంటర్‌ను ధ్వంసం చేసి చోరీకి యత్నించారు క్లూస్ టీం ఆధారంగా వేలిముద్రలు సేకరిస్తున్నామన్నారు. అర్ధరాత్రి నుంచి చోరీకి పాల్పడి హల్చల్ చేయడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. పలు దుకాణాల యజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న తూప్రాన్ సిఐ రంగ కృష్ణ ఎస్సై నవత గౌడ్ కలిసి పరిశీలించారు. చోరీకి పాల్పడిన దుండగులను పోలీస్ సిబ్బంది రెండు టీములుగా ఏర్పాటు చేసి పట్టుకుంటామని తూప్రాన్ సిఐ రంగ కృష్ణ అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవత గౌడ్ తెలిపారు. తూప్రాన్ సిఐ రంగ కష్ణ మాట్లాడారు. ప్రభుత్వ ఎన్నో పథకాలు ప్రవేశపెడుతుందన్నారు వాటిని సద్వినియోగం చేసుకొని హుందాగా బ్రతకడం నేర్చుకోవాలన్నారు. ఈ చిల్లర దొంగతనాలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ బ్రతకడం చట్ట విరుద్ధమన్నారు. దొంగతనానికి పాల్పడిన వ్యక్తులకు కఠినమైన శిక్షలు తప్పవని హెచ్చరించారు.

ఫిట్స్ వచ్చి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-ములుగు



ఫిట్స్ వచ్చి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. ఏఎస్ఐ ప్రేమ్ రాజు తెలిపిన వివరాల ప్రకారం... ములుగు మండలం మామిడియాల గ్రామానికి చెందిన రాచకొండ బాలనరసింహులు (50) ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళుతుండగా ఫిట్స్ వచ్చి కింద పడగా తలకు బలంగా గాయాలయ్యాయి వెంటనే లక్ష్మక్కపల్లి ఆర్విఎం హాస్పిటల్‌కి తరలించారు. మెరుగైన చికిత్స కోసం మేడ్చల్ జిల్లా, కొంపల్లి వెల్నెస్ హాస్పటల్లో చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం 1:30 గంటలకు బాలనరసింహులు చనిపోయాడు. మృతుడి తమ్ముడు కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ప్రేమ్ రాజు తెలిపారు.

కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-అమీన్‌పూర్



రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను ఆదుకోవాలని ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగభూషణం అన్నారు. స్థానిక శ్రామిక భవన్లో ప్రజానాట్య మండలి(పీఎన్ఎం) అమీన్పూర్ మండల కార్యకర్తల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. అన్ని రకాల కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చి.. ఇండ్ల స్థలాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కళాకారులు నిత్యం ప్రజల కోసం పనిచేస్తారని గుర్తు చేశారు. అనంతరం అమీన్పూర్ మండల కన్వీనర్‌ను, మండల కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పీఎన్ఎం మండల అధ్యక్షుడు యాదయ్య మాట్లాడుతూ.. ప్రజానాట్యమండలిని ముందుకు తీసుకుపోతానన్నారు. ఈ అవకాశం ఇచ్చినందుకు జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆత్మీయ సమ్మేళనం

ముఖ్యఅతిథి టీ వైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావు

నవతెలంగాణ- వెల్దుర్తి



మండల కేంద్రంలోని బాలాజీ మినీ ఫంక్షన్ హాల్ సోమవారం తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టివైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టి వై జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మహబూబ్ షేక్ ప్రధాన కార్యదర్శి సత్యం మెదక్ జిల్లా అధ్యక్షులు మధుసూదనా చారి ప్రధాన కార్యదర్శి ప్రవీణ నర్సాపూర్ ఇన్చార్జి నాళ్ళ చెరువు నరేంద్ర గౌడ్ ఉపాధ్యక్షులు జగ్గముకుందం మాల మానాడు మెదక్ జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవయ్య టీ వై జె ఎఫ్ ఉమ్మడి పాత్రికేయులు పాల్గొన్నారు.

ప్రజావాణికి... పిర్యాదుల వెల్లువ





- మూడు జిల్లాల్లో బారులు తీరిన బాధితులు
- భూ సమస్యలు...డబుల్ ఇళ్లు, ఫించన్లవే అధికం
- క్షేత్రస్థాయి అలసత్వం వల్లే పదె పదే వస్తున్న పిర్యాదులు
- కలెక్టర్లు ఆదేశించినా ఏదో కొర్రి పేర జాప్యం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజావాణి కార్యక్రమానికి మళ్లీ పిర్యాదుల వెల్లువ మొదలైంది. వరుస ఎన్నికల వల్ల ప్రతి సోమవారం కలెక్టరేట్లలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం సాగలేదు. ప్రభుత్వం పరిపాలనపై దృష్టి సారించడంతో అధికార యంత్రాంగం కూడా ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రజావాణి నిర్వహిస్తుంది. సోమవారం సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లా కలెక్టరేట్లలోనూ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. పొద్దున బయలుదేరిన జనం దరఖాస్తులు చేతబట్టి జిల్లా కేంద్రాలకు చేరారు. కలెక్టర్, అదనపు కలెక్టర్, డీఆర్‌ఓతో పాటు ప్రభుత్వ శాఖల నుంచి జిల్లా అధికారులు పాల్గొన్న ప్రజావాణిలో బాధితులు తమ సమస్యల్ని విన్నవించారు. పిర్యాదులు స్వీకరించిన అధికారులు వాటి పరిష్కారానికి సంబంధిత సెక్షన్ అధికారులకు నివేదించారు. ధరణి పోర్టర్ తర్వాత ఏర్పడిన భూ సమస్యలు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఫించన్లు, రేషన్‌కార్డుల సమస్యలతో పాటు రైతులు, పేదలు ఇతర సమస్యల గురించి కూడా కలెక్టర్లకు విన్నవించారు.

క్షేత్ర స్థాయిలో అలసత్వం

ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ స్థాయిలో విన్న వించినా పరిష్కారానికి నోచుకోవట్లేదు. ఒక్కొ వ్యక్తి ఐదారు సార్లు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకుంటున్న పరిస్థితి ఉంది. ప్రజావాణిలో ఏదైన సమస్య గురించి అధికారులకు అర్జీ పెట్టుకోవాలంటే ముందుగా రిజిస్ట్రేషన్‌లో నమోదు చేసుకోవాలి. ఆ తర్వాత కలెక్టర్, ఇతర అధికారుల్ని కలిసి విన్నవిస్తారు. ఆ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్, అదనపు కలెక్టర్ అర్జీ స్టేటస్ ఏమిటో అక్కడే ఆన్‌లైన్ ద్వారా తెలుసుకుంటారు. కొత్త అర్జీ అయితే సంబంధిత అధికారులకు విచారణ కోసం ప్రతిపాదిస్తారు. పదే పదే పిర్యాదుదారులు వస్తున్నా సమస్య మాత్రం పరిష్కారం కాకపోవడానికి క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న అలసత్వమే కారణంగా చెప్పాలి. రెవెన్యూ శాఖలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్స్, కంప్యూటర్ సిబ్బంది తమ పరిధిలో సకాలంలో జరగాల్సిన పనిని చేయట్లేదు. జరిగిన తప్పును సరిదిద్దేంద పనులే కాదు సాధారణంగా చేయాల్సిన పనుల్ని సైతం పెండింగ్ పెడుతున్నారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశిస్తే ఏవో ఒక కొర్రీలు చెప్పి దాటవేస్తున్నారు. మళ్లీ ప్రజావాణిలో ఆ సమస్య వస్తే అదే ధోరణీ జరుగుతుంది. మండల స్థాయిలో పరిష్కారం లభించే పనికి కూడా బాధితులు కలెక్టర్ వద్దకు రావాల్సి వస్తుంది. ప్రజావాణీ దరఖాస్తుల్ని వెనువెంట పరిష్కరించాలని కలెక్టర్లు పదే పదే చెబుతున్నారు. అయినా సోమవారం వచ్చిందో కలెక్టరేట్లు బాధితులతో నిండిపోతున్నాయి. గ్రీవెన్స్ సెల్ హాల్ బాధితుల ఆవేదనతో నిండిపోతుంది. ఎన్ని సార్లు వచ్చి పిర్యాదు చేసినా ప్రాదేయపడినా కూడా ఫలితం లేకపోవడం వల్లనే జనం ప్రజావాణిలో బారులు తీరుతున్న పరిస్థితి ఉంది.

బారులు తీరి దరఖాస్తులిచ్చిన జనం

ప్రజావాణి కార్యక్రమంలో బారులు తీరి దరఖాస్తులిచ్చారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో 10.30 గంటల నుంచి జనం పోగయ్యారు. అధికారులు రాగానే ఎగబడి దరఖాస్తులు సమర్పించారు. కలెక్టర్ క్రాంతివల్లూరు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, డీఆర్ఓ, ఎవో పరమేశ్ ప్రజల నుంచి దరఖాస్తుల్ని స్వీకరించారు. భూమికి సంబంధించి 46 దరఖాస్తులు వచ్చాయి. విస్తీర్ణం తక్కువ పడిందని, పోతీ చేయాలని, కబ్జాకు గురైందంటూ బాధితులు సమస్యను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని బీరంగూడలో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని పలువురు పిర్యాదు చేయగా కలెక్టర్ స్పందించారు. ల్యాండ్ సర్వే డీడీతో మాట్లాడి సర్వేకు ఆదేశించారు. ఇతర భూమి సమస్యల్ని కూడా స్థానిక తహసీల్దార్లు, ఆర్డీఓలతో ఫోన్‌లో మాట్లాడి విచారించాలని ఆదేశించారు. డీఆర్‌డీఏకు సంబంధించి ఫించన్లు, రుణాల కోసం 11, ఇతర సమస్యలవి 11 దరఖాస్తులు వచ్చాయి. చాలా మంది బాధితులు సమస్యతోబాధపడుతూ కలెక్టరేట్‌కు పదే పదే వస్తున్నారు. వారి పట్ల శ్రద్ధ చూపుతున్న పరిస్థితిలేదు. సింగూరు జలాల్ని విడుదల చేసి రెండు పంటలు సాగయ్యేలా చూడాలని పలువురు రైతులు కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అమలు చేయాలని కోరారు. మెదక్ జిల్లాలో కూడా భూ సమస్యలే అధికంగా వచ్చాయి. 57 మంది భూమి సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేశారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని 17 మంది, రేషన్‌కార్డుల కోసం 10 మంది, చేయూత ఫించన్ల కోసం 36 మంది, ఇతర సమస్యలకు సంబంధించి 96 మంది కలిపి 197 మంది బాధితులు ప్రజావాణిలో కలెక్టర్ రాహుల్ రాజుకు పిర్యాదు చేశారు. పిర్యాదుల్ని స్వీకరించిన కలెక్టర్ వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో అక్కడే మాట్లాడారు. అందుబాటులో లేని వాళ్లతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సిద్దిపేట కలెక్టరేట్‌లోనూ 58 దరఖాస్తులు వచ్చాయి. వీటిల్లోనూ భూమి సమస్యలు, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇతర సమస్యలున్నాయి. దుబ్బాక మున్సిపాలిటీలో విలీనం చేసి లచ్చుపల్లి గ్రామాన్ని పంచాయతీగానే కొనసాగించాలని గ్రామ ప్రజలు కలెక్టర్‌ను కోరారు. కొండపాక మండలంలోని ఖమ్మంపల్లిలో నిర్మించిన 61 డబుల్ ఇళ్లల్లో పంపిణీ చేయగా మిగిలిన 19 ఇళ్లల్లో నివాసముంటున్న పేదలకు మంజూరు చేయాలంటూ వాళ్లంతా కలెక్టర్‌ను వేడుకున్నారు.

మతోన్మాద విధానాలను తిరస్కరించిన ప్రజలు

- ప్రజలపై భారాలు వేయడానికి సిద్ధమైన బీజేపీ ప్రభుత్వం
- సీపీఐ(ఎం) జిల్లా రాజకీయ శిక్షణ తరగతులల్లో కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య



నవతెలంగాణ -కొమురవెల్లి

ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ మతోన్మాద విధానాలను ప్రజలు తిరస్కరించారని, అయినప్పటికీ బొగ్గు గనులను వేలం వేసే పేరుతో ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి ప్రజలపై భారాలు వేయడానికి సిద్ధమయ్యారని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు జి. నాగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జి. నాగయ్య మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 400 సీట్లు సాధించి ప్రతిపక్షం లేకుండా తన ఇష్టారాజ్యంగా మతోన్మాద విధానాలను యదేచ్ఛగా అమలు చేయడానికి సిద్ధమైన నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీని తిరస్కరించి తగిన బుద్ధి చెప్పారన్నారు. అయినప్పటికీ ప్రజలపై మళ్ళీ దాడులు చేయడానికి అనేక చట్టాలు చేస్తుందని మండిపడ్డారు. సాగు వ్యతిరేక నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వంపై రైతాంగం సాగించిన పోరాటం ఫలితంగా ఉత్తరాది రాష్ట్రాల్లో రైతాంగ పోరాటం జరిగిన అనేక నియోజకవర్గాల్లో బీజేపీ చిత్తుచిత్తుగా ఓడిపోయిందన్నారు. దేశంలో ఇండియా కూటమి బలంగా ఉందని కేంద్రం మెడలు వంచి మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ప్రజల్లో నిరుత్సాహం వ్యక్తమవుతుందన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను ప్రజలు ఓడించారని దానికి కారణాలను వెతుక్కోకుండా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతానని అనడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో బీజేపీ మతోన్మాద ప్రమాదం పెరుగుతుందని దీనిని అరికట్టాలంటే ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బీజేపీ పెరిగితే మైనార్టీలు దళితులు గిరిజనులు మహిళల పైన దాడులు దౌర్జన్యాలు హత్యలు అత్యాచారాలు పెరిగిపోతాయని ప్రజలపై రోజురోజుకు దాడులు పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రజా సమస్యల పట్ల ఉద్యమించి ప్రజల మన్నలను పొందాలి తప్ప అక్రమంగా ప్రభుత్వాలను కూల్చి అధికారంలోకి రావాలనుకోవడం ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయడమేనన్నారు. కేంద్రంలో వామపక్షాల బలం కూడా పెరిగిందని మతోన్మాద విధానాలకి వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఖజానా లేదని ప్రజా సంక్షేమాన్ని సంక్షేమ పథకాలను గాలికి వదిలేయకుండా, పేదలకు ప్రభుత్వ భూములను ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చి రూ.5 లక్షలతో ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో లక్ష కుటుంబాలు 25 జిల్లాల్లో గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని, అలాంటి వారిపైన గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాడులు చేసిందని అదే ఇండ్ల స్థలాలు ఇస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా గుడిసె వాసులపై దాడులు చేసి గుడిసెలను కూల్చివేయడం సరైంది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ డబ్బుతో ఖర్చు లేకుండా పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అవకాశం ఉంది కాబట్టి వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సింగరేణిని వేలం వేస్తే ప్రజలపై భారం తప్పదు

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బందారు రవికుమార్.

బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేస్తే పప్రజలపై భారం పడుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బందారు రవికుమార్. అన్నారు. పెట్టుబడుదారులకు బొగ్గు గనులను కట్టబెట్టి సింగరేణికి ఎలాంటి బ్లాక్ లేకుండా చేసి ప్రభుత్వ రంగ విద్యుత్తుకు బొగ్గు లేకుండా చేస్తుందని, ఫలితంగా ప్రైవేట్ కంపెనీల నుంచి విద్యుత్ కొనుగోలు చేస్తే ప్రజలకు ఇచ్చే రాయితీలు ఉచిత కరెంటు అమలు కాదన్నారు. దీనివల్ల ప్రజలపై భారం వేయడం తప్ప మరోటి కాదన్నారు. ఆదాని కంపెనీ నుంచి విద్యుత్ కొనుగోలు చేసి రైతాంగానికి ఉచిత కరెంటు ఇవ్వగలరా అని ప్రశ్నించారు. సింగరేణిలో ఉత్పత్తి అయిన బొగ్గు ద్వారా థర్మల్ పవర్ వల్ల తక్కువ రేటుకు ప్రజలకు కరెంటు అందిస్తున్నారని ఇప్పుడు ఈ బొగ్గు బావులను ప్రైవేటు వాళ్ళ చేతులకు అప్పజెప్పితే రైతాంగం కరెంట్ బిల్లు కట్టడం తప్ప మరో మార్గం లేదన్నారు. దీంతో వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇచ్చే అవకాశం లేదన్నారు. బొగ్గు గనుల వేలం పాటలకు వ్యతిరేకంగా రాజకీయ భేదాభిప్రాయాలను పక్కనపెట్టి కేంద్రాన్ని నిలదీయాలని ప్రజా ఉద్యమాలు నిర్మించాలని తెలిపారు. ఇప్పటికే సీపీఐ(ఎం) దేశవ్యాప్తంగా బొగ్గు గనుల వేలంకు వ్యతిరేకంగా ఉద్యమిస్తుందని వామపక్ష ప్రజాతంత్ర లౌకిక ప్రజాస్వామ్య శక్తులు అందరు ఐక్యంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రానున్న కాలంలో క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల్ని ఐక్యపరిచే బలమైన పోరాటాలు నిర్మిస్తామని ఈ రాజకీయ శిక్షణ తరగతులు అందుకు వేదిక కానున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, కాముని గోపాలస్వామి, శెట్టిపల్లి సత్తిరెడ్డి, సందబోయిన ఎల్లయ్య, గోడ్డుబర్ల భాస్కర్, సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాంసాగర్ మాజీ సర్పంచ్ తాడూరు రవీందర్, కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, అమ్ముల బాల్ నరసయ్య, బద్దిపడిగా కృష్ణారెడ్డి, అత్తిని శారద, బండ కింది అరుణ్ కుమార్, సింగిరెడ్డి నవీన, జాలిగాపు శిరీష, దాసరి ప్రశాంత్, మండల నాయకులు తేలు ఇస్తారి తాడూరు మల్లేష్ బక్కెల్లి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్స్ డే ను జయప్రదం చేయాలి

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చుక్క రాములు

నవతెలంగాణ-పుల్కల్

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 10న నిర్వహించే కార్మికుల డిమాండ్స్ డేను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ చుక్క రాములు పిలుపునిచ్చారు. సీబీఎల్ పరిశ్రమలో సోమవారం నిర్వహించిన సీఐటీయూ సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలన్నారు. విపరీతంగా పెరిగిన ధరలను తగ్గించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జీవోలకు సవరణ చేయగా.. వేతనాలు పెరగకపోగా తగ్గే అవకాశం ఉందని వాటిని సవరించి కనీస వేతనం రూ.26,000గా ఉండేలా సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి ఈనెల 10వ తారీఖు ను జరగబోయే డిమాండ్స్ డేను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్య క్షులు బి.మల్లేష్, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.బాగారెడ్డి, జనరల్ సెక్రెటరీ ప్రసన్నారావు, ఆఫీస్ బేరర్స్ నాగభూషణం, మల్లారెడ్డి, దేవరాజ్, సత్యనారాయణ, చంద్రయ్య, సురేష్, విట్టల్, శ్రీను జలీల్, యాదగిరి, విజయరాజ తదితరులు పాల్గొన్నారు.



మూడువేల కిలోల నల్లం బెల్లం పట్టివేత

నవతెలంగాణ-మునిపల్లి



అక్రమంగా తరలిస్తున్న మూడువేల కిలోల నల్ల బెల్లంను ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్సమెంట్ అధికారులు సోమవారం పట్టుకున్నారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోం ˝స్మెంట్ మెదక్ డివిజన్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. కర్నాటక నుంచి తెలంగాణకు అక్రమ ంగా నల్లబెల్లం తరలిస్తున్నట్టు సోమవారం రోజున సమాచా రం అందడంతో కంకోల్ టోల్‌ప్లాజా వద్ద తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో మహబూబబాద్ జిల్లా కేసముద్రం ముత్యాలమ్మతాండాకు చెందిన గుగులోత్ రమేష్ అనే వ్యక్తి.. కర్నాటక నుంచి ముత్యాలమ్మతాండాకు మూడు వేల కిలోల నల్ల బెల్లాన్ని బొలెరో వాహనంలో అక్రమంగా తరలి స్తూ పట్టుబడ్డాడు. ఈ నల్ల బెల్లంను మద్యం, గుడుంబా ముడి పదార్థంగా వినియోగిస్తారని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ నల్ల బెల్లంతోపాటు వాహనాన్ని సీజ్ చేసి మొబైల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. సీజ్ అయిన వాహనం విలువ రూ.4లక్షలు, నల్లబెల్లం విలువ రూ.2లక్షలు మొత్తం రూ.6లక్షలు ఉంటుందన్నారు. ఈ తనిఖీలో ఎన్‌ఫోర్స్‌మెంట్? మెదక్ డివిజన్ సూపర్‌వైజర్ శ్రీనివాస రావు, సీఐ గాంధీనాయక్, ఎస్ఐ యాదయ్య, హెడ్‌కానిస్టేబుల్ ఎండి అలీం, కానిస్టేబుల్స్ మల్కయ్య, వివేక్, ఉమారాణి, వినయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

బైక్ దొంగల అరెస్టు, 12 బైక్‌లు స్వాధీనం

నవతెలంగాణ-తూప్రాన్



జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 12 బైకులు దొంగిలించిన దొంగలను తూపాప్రాన్ పోలీసులు పట్టుకొని బైక్‌లను స్వాధీనం చేసుకున్నారని జిల్లా ఎస్పీ బాలస్వామి తెలిపారు. తూప్రాన్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ బాలస్వామి పూర్తి వివరాలను వెల్లడించారు. గత కొన్ని రోజులుగా దొంగల ముఠా 12 బైకులు వివిధ ప్రాంతాల నుంచి చోరీకి గురైన బైక్ లను తూప్రాన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సిద్దిపేట జిల్లాకు చెందిన వర్గల్ మండలం మైలారం గ్రామానికి చెందిన బూరుగుపల్లి స్వామి, బూరుగుపల్లి మల్లేశం నిందితులుగా గుర్తించారు. గతంలో వీరు గజ్వేల్ పోలీస్ స్టేషన్లో బైక్ దొంగతనం కేసులో ఏ వన్ నిందితునిగా బూరుగుపల్లి స్వామి ఒకసారి జైలుకు వెళ్లి వచ్చారు. తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 3 బైకులు, మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2, కుకునూరుపల్లి స్టేషన్ పరిధిలో 2, ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో 1, గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1, వీరితో పాటు ఇతరులకు చెందిన 3 బైకులు సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ బాలస్వామి తెలిపారు. బైక్‌లకు సంబంధించిన వివరాలు తూప్రాన్ పోలీస్ స్టేషన్లో ఉన్నాయని తెలిపారు. బైక్‌లను సీజ్ చేసి నిందితులను జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించామని ఎస్పీ తెలిపారు. దొంగలను పట్టుకొని బైక్‌లను స్వాధీనం చేసుకోవడంలో చాకచక్యంగా కృషి చేసిన తూప్రాన్ ఎస్ఐ శివానందం, ఎస్ఐ2 యాదగిరి, కానిస్టేబుల్ కృష్ణ, సురేష్, నరేందర్, బాబు లను మెదక్ జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి అభినందించారు. ఈ సమావేశంలో తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, సిఐ రంగకృష్ణ, ఎస్సై శివానంద, యాదగిరి తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలను విధిగా నాటాలి

నవతెలంగాణ-రామచంద్రాపురం

మొక్కలను ప్రతి ఒక్కరూ విధిగా నాటి పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలని రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప అన్నారు. డివిజన్‌లోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో సోమవారం జరిగిన హరితహారం కార్యక్రమం లో కార్పొరేటర్ పుష్ప ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ.. కలుషిత వాతావరణాన్ని రూపుమా పేందుకు ప్రతీ ఒక్కరు మొక్కలను నాటాలని కోరారు. వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ ఒక్క మొక్కను నాటి వ రిరక్షించాలన్నారు. కాలనీల్లో ఉన్న సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుమల గౌడ్, నాయకులు చంద్రశేఖర్ గుప్తా, వాసుదేవ్, రాజి రెడ్డి, రమేష్, శంకరప్ప, నిరంజన్ రెడ్డి, వీరారెడ్డి, గోపాల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



టీమిండియాకు ప్రతిభ స్కూల్ జేజేలు



నవతెలంగాణ-జిన్నారం

పొట్టి క్రికెట్లో విశ్వ విజేతగా నిలిచిన టీమిండియా రోహిత్ సేనకు మండల కేంద్రంలోని ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులు జేజేలు పలికారు. సోమవారం రోజున విద్యార్థులు త్రివర్ణ పతాకాలను చేతబూని జయహో భారత్, రోహిత్ సేనకు జేజేలు అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు జరిపారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. ప్రపంచ యవనికపై నాలుగుసార్లు విశ్వవిజేతగా ఇండియా నిలిచిందని.. 2024 టీ20 క్రికెట్లో రోహిత్ శర్మ నాయకత్వంలో విశ్వవిజేతగా నిలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, విద్యార్థి బృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ

2

సంగారెడ్డి

మంగళవారం | 02 జులై 2024 | www.navatelangana.com

వైద్యులను సన్మానించిన బంగారు కృష్ణ



నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వైద్యులను జన జాగృతి సేన అధ్యక్షుడు బంగారు కృష్ణ సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా బంగారు కృష్ణ మాట్లాడుతూ.. అమ్మ నాన్న జన్మనిస్తే.. వైద్యులు పునర్జన్మ ఇస్తారన్నారు. వైద్యం ఖరీదైన ప్రస్తుత పరిస్థితుల్లో అనారోగ్యంతో ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు పగలు రాత్రి అని తేడా లేకుండా నాణ్యమైన వైద్య సేవలందిస్తూ ప్రాణాలు కాపాడుతున్న వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ ఆంజనేయులు, ఆర్ఎంఓ డాక్టర్ రవికుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమ ంలో చిరంజీవి అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు లడ్డు చిరంజీవి, మొహమ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆర్సీపురం డివిజన్‌లో జోనల్ కమిషనర్ పర్యటన

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్‌లోని పలు కాలనీల్లో జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి నేడు(మంగళవారం) పర్యటించనున్నారని కార్పొరేటర్ పుష్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 06:30 గంటలకు అశోక్ నగర్, జ్యోతినగర్ మధ్యలో నిర్మించనున్న బాక్స్ డ్రైన్ ప్రదేశం పరిశీలిస్తారని.. 06:45 గంటలకు కాకతీయ నగర్ కాలనీ సొసైటీ కార్యాలయంలో ప్రతిపాదించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ యొక్క ప్రదేశాన్ని పరిశీలిస్తారన్నారు. 07:00 గంటలకు శ్రీ సాయినగర్‌కాలనీ థీమ్ పార్క్ సందర్శిస్తారని.. 07:15 గంటలకు రామచంద్రారెడ్డినగర్ కాలనీ, ఓల్డ్ రామచంద్రాపురంలో ఉన్న రాయసముద్రం చెరువు పరిశీలిస్తారన్నారు. 07:30 గంటలకు ఓల్డ్ ఆర్సిపురం జెడ్పిహెచ్ఎస్ స్కూల్ ఎదుట ఉన్న పాత మీట్ మార్కెట్ పరిశీలిస్తారని.. 07:45 గంటలకు శ్రీనివాస్ నగర్ హిందూ శ్మశాన వాటిక పరిశీలిస్తారన్నారు. 08:00 గంటలకు సండే మార్కెట్, సీసీ రోడ్, బాలవిహార్ పార్క్ పరిశీలిస్తారని.. 08:15 గంటలకు వార్డ్ కార్యాలయంలో అధికారులతో జరిగే సమావేశంలో కమిషనర్ పాల్గొంటారని కార్పొరేటర్ పుష్ప తెలిపారు.

ఎంపీటీసీ, సర్పంచ్‌లకు నేడు ఆత్మీయ వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని ఎంపీటీసీ, సర్పంచులకు నేడు(మంగళవారం) వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు ఎంపీడీవో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ గిరిధర్‌రెడ్డి అధ్యక్షత వహించి సభ్యులందరినీ సన్మానిస్తారన్నారు. ఉదయం 11.00 గంటలకు మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. సభ్యులందరూ సమయానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

మేదరి మహేంద్ర సంఘం నాయకులకు సన్మానం



నవతెలంగాణ-సంగారెడ్డి

మేదరి మహేంద్ర సంఘం ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై సంగారెడ్డి జిల్లాకు మొదటిసారి విచ్చేసిన కోన రాజశేఖర్‌ను జిల్లా మేదరి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోన రాజశేఖర్ మాట్లాడుతూ.. నిరుపేద మేదరి మహేంద్ర సంఘం కులస్తుల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. అందరం సమిష్టిగా సం ఘం ఐక్యతకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మేదరి మహేంద్ర సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అంబాదాస్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మహేంద్ర, ప్రచార కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా నాయకుడు సత్యనారాయణ, నాయకులు, పులి శివకుమార్, సైబ కుర్మయ్య, ప్రమోద్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు..

సమాజంలో డాక్టర్స్ సేవలు చిరస్మరణీయం



నవతెలంగాణ-సంగారెడ్డి

డాక్టర్స్ డేను పురస్కరించుకొని సంగారెడ్డిలోని సన్‌రైజ్ హాస్పిటల్ డాక్టర్ స్వామిగౌడ్ డాక్టర్ మల్లికా, సువర్ణ, సహస్ర హాస్పిటల్ డాక్టర్ రాజుగౌడ్, డాక్టర్ మణిదీప్‌లను కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం శాలువా పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్ మాట్లాడుతూ.. కరోనా వంటి మహమ్మారిని సైతం లెక్కచేయకుండా ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజలకు సేవ చేసిన గొప్ప మానవతావాదులు డాక్టర్స్ అని కొనియాడారు. ఈ ప్రపంచంలో కంటికి కనపడని దేవుండ్లు డాక్టర్సేనని.. వారి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మండలాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణా గౌడ్, నరసింహగౌడ్, కృష్ణా గౌడ్, వెంకటేష్ గౌడ్, రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు వృత్తిలోనూ వీడని మిత్రబంధం

- పేదలకు తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తున్న డాక్టర్ రవీందర్ పాటిల్, డాక్టర్ సంజీవ్ కుమార్ మనవూలి



నవతెలంగాణ-జహీరాబాద్

చదువుతోపాటు వైద్య రంగంలో కూడా మిత్రులుగా ఉంటూ నిరుపేద ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన సేవలు అందించాలన్నదే తమ లక్ష్యమని స్థానిక సన్‌రోహి వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ రవీందర్ పాటిల్, డాక్టర్ సంజీవ్ కుమార్ మనవూలీలు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో ప్రత్యేక ఇంటర్వ్యూలో వారు మాట్లాడుతూ.. డాక్టర్ రవీందర్ పాటిల్ ఆర్థో స్పెషలిస్ట్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ కాగా డాక్టర్ సంజీవ్ కుమార్ మనవూలి న్యూరో సర్జన్‌గా జహీరాబాద్ ప్రాంతంలో 50 పడకల సన్‌రోహి ఆసుపత్రిని నెలకొల్పి.. పేదలకు వైద్యం అందిస్తున్నట్టు తెలిపారు. తమ వైద్యశాలలో త్వరలో 2డి ఈకో నుంచి ఎమర్జెన్సీ సేవలు కూడాఅందించేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నా మన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఇక్కడి నుంచి హైదరాబాద్ వెళ్లే వరకు ఎన్నో అమూల్యమైన ప్రాణాలు మార్గమధ్యంలోనే పోతున్నాయని.. అలాంటి ప్రాణాలను రక్షించడమే తమ ప్రథమ లక్ష్యమన్నారు. కర్నాటక, మహారాష్ట్ర నుంచి కూడా అనేక మంది రోగులు వచ్చి ఇక్కడ సేవలు పొందుతున్నారన్నారు. ఇకముందు కూడా అన్నిరకాల మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు.

చిన్న వయస్సులోనే గుండె సంబంధిత వ్యాధులు బాధాకరం

గుండె వైద్య నిపుణురాలు డాక్టర్ శైలజ వాసిరెడ్డి



నవతెలంగాణ-జహీరాబాద్

చిన్న వయస్సులోనే గుండె సంబంధిత వ్యాధులతో యువతీ యువకులు వైద్యశాలకు రావడం.. వారికి శస్త్ర చికిత్సలు చేయడం చాలా బాధను కలిగిస్తున్నదని సర్జన్ డాక్టర్ శైలజ వాసిరెడ్డి అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ.. మనిషి జీవన విధానంలో మార్పులు రావడంతో సుఖ జీవితానికి అలవాటు పడ్డారన్నారు. తద్వారా శారీరక శ్రమ లేకపోవడంతో గుండె సంబంధిత రోగులు పెరుగుతున్నారని ఇది చాలా బాధాకరమైన విషయమన్నారు. తన తొమ్మిదేండ్ల వృత్తి అనుభవంలో.. నేడు చిన్న వయసు కలిగిన వారికి చికిత్సలు చేయడం బాధగా ఉన్నదన్నారు. కేర్ వైద్యశాలతో పాటు వివిధ వైద్యశాలల్లో గుండె కు సంబంధించిన శస్త్ర చికిత్సలు చేసి ఎంతోమంది రోగులను కాపాడినట్లు తెలిపారు. ప్రతీ మనిషి తమ అవయవాలన్నింటికీ కనీసం రోజుకు రెండు గంటల పాటు పని కల్పిస్తే.. జీవితంలో వైద్యశాలకు దూరంగా ఉంటార న్నారు.

అమలు కాని హామీలతో అధికారంలోకి కాంగ్రెస్..



నవతెలంగాణ-ఝరాసంగం

అమలు కానీ హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఝరాసంగం మండలం మేధపల్లి గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ యువ నాయకులు పరమేశ్వర్ పాటిల్ ఆరోపించారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే రైతుబంధు, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్స్ పెంచుతామని చెప్పి ప్రభుత్వం ఇప్పుడు మొహం చాటేసిందన్నారు. వృద్ధులకు, వితంతులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు ఇస్తామని వారిని కూడా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇస్తామని చెప్పినప్పటికీ.. 200 రోజులు గడిచిన ఇంత వరకు పింఛన్ పెంపుపై నిర్ణయం ప్రకటించలేదన్నారు. పక్క రాష్ట్రంలో గెలిచిన వారు వెంటనే అమలు చేస్తున్నప్పటికీ.. మన రాష్ట్రంలో ముఖ్యమంత్రికి మాత్రం పక్క పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకోడంలోనే ముందున్నారని దుయ్యబట్టారు. ఆరు గ్యారెంటీలపై శ్రద్ధ పెట్టకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకోవడం పైనే దృష్టి పెట్టారని ఇది సరికాదన్నారు. పింఛన్ సకాలంలో అందించకున్నా మహిళకు రూ.2500, చదువుకునే యువతీలకు స్కూటీలు, అందించకున్నా రానున్న రోజుల్లో ఎక్కడికక్కడ ఆందోళన కార్యమాలు చేస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కానివ్వొద్దు

- కలెక్టర్‌కు బీరంగూడ గ్రామస్తుల వినతి
- కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ సర్వే నెంబరు 993లోని రూ.కోట్లు విలువజేసే ప్రభుత్వ భూమిని కొంతమంది బడా లీడర్లు కబ్జా చేశారని ఆరోపిస్తూ బీరంగూడ గ్రామస్తులు, బీజేపీ నేతలు సోమవారం సంగారెడ్డి కలెక్టర్ వల్లూరి క్రాంతికి ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్.. సదరు ప్రభుత్వ భూమిలో కబ్జాలను కూల్చివే యాలని అధికారులను ఆదేశించారు. రూ.కోట్లు విలువజేసే ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు, కబ్జాలను ప్రారంభ దశలోనే గుర్తించి అధికారులు చర్యలు తీసుకుంటే.. సగం వరకు సమస్యలు తొలగిపోతాయని గ్రామస్తులు తెలిపారు. గతంలోనూ ఇదే ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారని గుర్తు చేశారు. అమీ న్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, వాటన్నింటినీ అధికారులు పరిరక్షించాలని కోరారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా..

అమీన్‌పూర్ మున్సిపల్ బీరంగూడలో 993 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అక్రమ దస్తావేజులతో 842, 844 సర్వేనెంబర్ వేసుకొని తప్పుడు దస్తావేజులతో 5,000 వేల గజాలు సుమారు రూ.50 కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని.. బీరంగూడ గ్రామస్తుల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు బీరంగూడ గ్రామ ప్రజలు ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తప్పుడు డాక్యుమెంట్లతో కోట్ల రూపాయలు విలువ జేసే ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని తక్షణమే అక్రమంగా నిర్మించి ప్రహరీ గోడను తొలగించాలని డిమాడ్ చేశారు. 842, 844 సర్వే నెంబర్‌తో ప్రభుత్వ భూముల్లో రేజిస్టర్ చేస్తున్న వారిపై సబ్‌రిజిస్టర్‌పై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు అదేల్లి రవీందర్, నందారం రమేష్ గౌడ్, కొకల శ్రీనివాస్, ప్రకాష్, ఏర్ల రాజమల్లేష్ మాకం మల్లేష్, చిన్న వీరేశం, శంకర్ పాల్గొన్నారు.



అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కె.సుజనారెడ్డి బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-సంగారెడ్డి

అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా కె.సుజనా రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్‌గా ఉన్న శ్రీనివాస్‌రెడ్డి పదవీ విరమణ పొందగా.. వారి స్థానంలో కే సుజనారెడ్డిని డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ హైదరాబాద్ వారు నియమించారు.

కాజిపల్లి కాలుష్య సమస్యను పరిష్కరించాలి

- మంత్రి రాజనర్సింహకు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని ఖాజీపల్లి, గడ్డపోతారం, కిష్టాయిపల్లి, అలీనగర్, గండిగూడం తదితర గ్రామాల్లో రసాయన పరిశ్రమల వల్ల కలుగుతున్న విపరీతమైన కాలుష్య సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు కాలుష్య నివారణ పోరాట సమితి నాయకులు దండే రమాకాంత్ బృందం సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. కాలుష్య ప్రభావిత గ్రామాలకు మంజీర తాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దండే రమాకాంత్, సయ్యద్ రయీస్, కుమార్ యాదవ్, అరికల మహేష్, మహ్మద్ హుస్సేన్, అరికల సురేష్,నాగరాజు, ఆకుల కిరణ్, గద్దె బాలు, కొండా వెంకట్, వడ్ల భరత్ జెఏసి జీపల్లి కమిటీ సభ్యులు,నరేష్, కుమ్మరి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ వర్క్‌షాప్ సదస్సులకు గీతం అధ్యాపకులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రతిష్టాత్మక అంతర్జాతీయ వర్క్‌షాప్ సదస్సుల్లో పాల్గొని ఉపన్యసించడానికి గీతం హైదరాబాద్‌లోని ఆంగ్లం, ఇతర భాషల విభాగం అధిపతి డాక్టర్ సయంతన్ మండల్, గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ అసోసి యేట్ ప్రొఫెసర్ డాక్టర్ జోంధాలే రాహుల్ హీరామన్లు విదేశాలకు బయలుదేరి వెళ్లారు. ఫ్రాన్స్‌లోని నాటింగ్హామ్ ట్రెంట్ యూనివర్శిటీ పోస్ట్ లోనియల్ అండ్ గ్లోబల్ స్టడీస్ రీసర్చ్ గ్రూప్, యూనివర్సిటీలోని పరిశోధనా కేంద్రం ఎమ్మె(ఈఎంఎంఏ) ఆధ్వర్యంలో జూన్ 27-28న నిర్వహించిన బంగ్లా, మరాఠీ దళిత పక్ష పత్రికల యొక్క 'మెనీ లెవై అండ్ ఆఫ్టర్లైక్స్' అనే వర్క్‌షాప్‌లో ప్రసంగించడానికి డాక్టర్ సయంతన్ సుండల్, డాక్టర్ జోంధాలే రాహుల్ హిరామన్‌లు ఆహ్వానం అందుకున్నారు. వారిద్దరూ 2022 నుంచి బంగ్లా, మరాఠీ దళిత పీరియాడికల్స్ కొనసాగిస్తున్న పరిశోధనను యూకే-ఆధారిత పీహెచ్ స్కాలర్లకు పరిచయం చేయడం, పీరియాడియల్ సంస్కృతిపై సరిశోధన కొనసా గించేందుకు శిక్షణ ఇచ్చి, విద్యార్థులకు ఒక పద్ధతిని అలవరచడం ఈ వర్క్‌షాప్ లక్ష్యం. ఈ కార్యక్రమం తరువాత, యునైటెడ్ కింగ్డమ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్‌లో జులై 1 నుంచి 5వ తేదీ వరకు నిర్వహిస్తున్న గ్లోబల్ బుక్ కలర్స్: మెటీరియలిటీస్, కొలాబరేషన్, యాక్సెస్ అనే పేరుతో సొసైటీ ఫర్ ది హిస్టరీ ఆఫ్ ఆథర్షిప్, రీడింగ్, అండ్ పబ్లిషింగ్ 2024 సదస్సులో డాక్టర్ సయంతన్, డాక్టర్ రాహుల్ ఉపన్యసిస్తున్నారు. వర్తమానంలో, గతంలో విశ్వ వ్యాప్తంగా పుస్తకాలు, గ్రంథాలు ఎలా తయారు చేశారు. ఎలా వాటిని పంపిణీ చేశారు, ఔత్సాహికులు వాటిని ఎలా చదివారు అనే దానిపై ఈ సమావేశం దృష్టి సారిస్తోంది. గీతంస్కూల్‌ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, హైదరాబాద్ అధ్యాపకులు డాక్టర్ సయంతన్, డాక్టర్ రాహుల్ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ కార్యక్రమాల్లో ప్రాతినిధ్యం వహించడం గర్వకారణంగా విశ్వవిద్యాలయ వర్గాలు పేర్కొన్నాయి.

రైతు భరోసా పథకానికి అభిప్రాయ సేకరణ



నవతెలంగాణ-జోగిపేట

రైతుల అభిప్రాయం మేరకు రైతు భరోసా పథకం ముందుకు సాగుతుందని.. అందుకు ప్రభుత్వం అభిప్రాయ సేకరణకు శ్రీకారం చుట్టిందని జిల్లా వ్యవసాయాధికారి అంబికా సోనీ అన్నారు. సోమవారం అందోల్ పీఏసీయస్ చైర్మెన్ జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన అందోల్ పీఏసీయస్ కార్యాలయంలో రైతుభరోసా పథకం అమలుపై రైతులతో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సకాలంలో రైతు భరోసా ఇస్తే పంటల సాగుకు ఉపయోగపడుతుందని, సాగు భూముల కు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని అభిప్రాయాన్ని రైతులు వ్యక్తం చేశారు. రైతుల నుంచి సేకరించిన అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. పీఏసీఎస్ చైర్మెన్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసమే పనిచేస్తుందని, రైతుల సౌకర్యార్థం రైతు భరోసా పథకాన్ని అమలు చేసుందని స్పష్టం చేశారు. రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి విశ్వాసంతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ అరుణ, ఏఓ విజయ రత్న, మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్లేశం, కౌన్సిలర్ హరికృష్ణ గౌడ్ , పీఏసీఎస్ సీఈఓ నర్సింలు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.సి రాయ్

- డాక్టర్ ఆనంద్, తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ మెంబర్



నవతెలంగాణ-సంగారెడ్డి

మహనీయుడు, వైద్య పితామహుడు, సామాజికవేత్త, రాజకీయ వేత్త, డాక్టర్ బి.సి రాయ్ అందరికీ స్ఫూర్తి ప్రదాత అని ఎంబీబీఎస్, ఎంఎస్, ఎంసిహెచ్(ఉస్మానియా) అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ యూరాలజీ, తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ఆనంద్ అన్నారు. డాక్టర్ బి.సి రాయ్ జయంతి సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ.. డాక్టర్స్ డే సందర్భంగా వృత్తి ధర్మాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. మానవ సేవే మాధవసేవా అని.. డాక్టర్స్ ప్రొఫె షన్ ఒక నోబెల్ ప్రొఫెషన్‌గా ఎంచుకున్న అందరం ప్రస్తుతం ఆత్మ విమర్శ చేసుకోవా లన్నారు. సర్వీస్‌ను సామాజిక దృక్పథంతో చేస్తున్నామా? లేదా.. సర్వీస్ ఓరియెంటేషన్ బిజినెస్ వైపు దారితీయటం అనేది సమాజానికి, ప్రజలకు మంచిది కాదన్నారు. డాక్టర్స్ మోరల్స్ అండ్ ఎథికల్ ప్రాక్టీస్ చేయడం వలన మనలోని సామాజిక స్పృహ మరియు బాధ్య తను తెలియజేస్తున్నదన్నారు. అందులో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాల్సి ఉంటుందన్నారు. ఆధునిక సమాజంలో అడ్వాన్స్ టెక్నాలజీ వైపు అడుగులు వేస్తున్నప్పటికీ.. ఆరోగ్యం పట్ల అంకితభావం శ్రద్ధా కలిగివుండా లన్నారు. రోగులు వైద్యుల పట్ల నమ్మకం కలిగి ఉండాలన్నారు. త్వరగా ఉపశమనం కోసం అధిక డోసు వాడితే రోగులకు నష్టం జరుగుతుందన్నారు. క్రిటికల్ కండిషనలో ఉన్న రోగు లను కాపాడటానికి ప్రతీ వైద్యుడు 100కి 200శాతం ప్రయత్నిస్తాడన్నారు. అనుకోని పరిస్థితుల్లో రోగి చనిపోతే వైద్యుల పైన దాడులు చేయడం సరికాదన్నారు. అన్యాయం జరిగిందని భావిస్తే మెడికల్ కౌన్సిల్‌ని ఆశ్రయించాలి కానీ.. చట్టాన్ని చేతిల్లోకి తీసుకోవద్దు అన్నారు. మెడికల్ సమ స్యలను పెషెంట్‌కి అర్థమయ్యే విధంగా వైద్యులు కూలంకషంగా వివరించాలన్నారు. తమ పరిమితిలో ప్రాక్టీస్ చేయాల న్నారు. నకిలీ వైదులను ప్రోత్సహించొద్దని.. అంబులెన్స్ మాఫియాను ఎంకరేజ్ చేయొద్దన్నారు. ప్రజలు కూడా క్వాలిఫైడ్ వైద్యుల దగ్గరికి వెళ్లి వైద్యం చేయించుకోవాలన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్లకు సన్మానం





నవతెలంగాణ-జోగిపేట

డాక్టర్స్ డే సందర్భంగా జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి డాక్టర్లను ప్రోగ్రాం చైర్మెన్ డాక్టర్ జగదీశ్వర్ అధ్యక్షతన సోమవారం ఘనంగా సన్మానించారు. డాక్టర్‌లు రమేష్, శంకర్ బాబు, శివశంకర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, సిద్ధార్థ, భారతి, అనూష, వీణ, సౌజన్య, నాగలక్ష్మిలను శాలువా, మెమొంటోలతో సత్కరించారు. లయన్స్ క్లబ్ జిల్లా డయాబెటిస్ చైర్మన్ డాక్టర్ అనంతరెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ డాక్టర్ జగదీశ్వర్‌లను కూడా శాలువా, మెమోంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, వైస్ చైర్మెన్ ప్రవీణ్, అధ్యక్షులు ఆల్లె శ్రీకాంత్, కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, కోశాధికారి గడ్డమీదిసంతోష్ కుమార్, జోన్ చైర్మెన్ రామకృష్ణ, వైస్‌ప్రెసిడెంట్ రవి శేఖర్ రెడ్డి జీఎస్టీ కోఆర్డినేటర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్ ఎస్. కృష్ణారెడ్డి, డైరెక్టర్లు ఎస్ నారాయణ రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, వర్మ, పి. సంతోష్, విష్ణువర్ధన్‌రెడ్డి,రాజు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పర్మినెంట్ ఉచిత షుగర్ పరీక్ష కేంద్రం ప్రారంభం..

స్థానిక డీఎస్ రెడ్డి ఆసుపత్రి ఆవరణలో పర్మినెంట్ ఉచిత షుగర్ పరీక్ష కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ప్రోగ్రాం చైర్మెన్ డాక్టర్ అనంతరెడ్డి ఆధ్వర్యంలో పర్మినెంట్ ఉచిత షుగర్ పరీక్షా కేంద్రం కొనసాగనుంది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించారు. ప్రతీ శనివారం ఉదయం 8 గంటల నుంచి 1 గంట వరకు పరీక్షలు చేస్తారని ఆయన తెలిపారు.

మంచి పనులే ప్రజల్లో శాశ్వతంగా నిలిచిపోతాయి

- ఎంపీపీ మొగులప్ప, వైస్ ఎంపీపీ మమత అశోక్
- ప్రజా ప్రతినిధులకు సన్మానం



నవతెలంగాణ-రాయికోడ్

ప్రజా ప్రతినిధులు చేసే మంచి పనులే ప్రజల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని స్థానిక ఎంపీపీ మొగులప్ప, వైస్ ఎంపీపీ మమత అశోక్ అన్నారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లోని ఎంపీపీ సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన సోమవారం అత్యవసర సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాజకీయం ద్వారా పదవి బాధ్యతలు చేపట్టి ప్రజలకు సేవ చేయడం తమ అదృష్టమన్నారు. రాజకీయాల్లో పదవీ విరమణ ఉండదని.. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉంటే ఇంకా ఉన్నతమై పదవులను పొంది ప్రజా సేవలో ఉండొచ్చన్నారు. రాజకీయ నాయకులు ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. పదవులు ఉన్నంతకాలం పార్టీలకు అతీతంగా ప్రజలను సమానంగా చూశామన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజలకు అండగా నిలబడి సమస్యలు తీర్చడంలో ముందున్నామన్నారు. అనంత రం సంబంధిత శాఖ అధికారులు ఎంపీటీసీలను, ప్రజాప్రతినిధులను పూలమాల, శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్, ఎంపీటీసీలు నిరంజన్, పండరి, శివకుమార్ పాటిల్, నవనీత విష్ణువర్ధన్ రెడ్డి, శంకరమ్మ, వీణరాణి మహంకాళి, లక్ష్మి సుభాష్‌రెడ్డి, కృష్ణ, తహసీల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో షరీఫ్, వ్యవసాయ అధికారి అవినాష్‌వర్మ, ఏఈ ముకిద్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ కమిటీ చైర్మెన్‌గా ప్రభు ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-కొండాపూర్

సంగారెడ్డి నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మెన్‌గా కొండాపూర్ మండలానికి చెందిన ఎల్లకొండ ప్రభు నియామకమయ్యారు. ఈ మేరకు సోమవారం తెలంగాణ పరిశ్రమల అభివృద్ధి చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో అసిస్టెంట్ డివిజన్ ఆఫ్ అగ్రికల్చర్ మనోహర.. పాలకవర్గ ప్రమాణ స్వీకారాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన ఆత్మ కమిటీ చైర్మెన్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మ పథకం రైతులకు అభివృద్ధి, శిక్షణ, నూతన ప్రదర్శన క్షేత్రాలు వంటి కార్యక్రమాలు చేపట్టాలని దిశానిర్దేశం చూశారు. రైతులను పామ్ ఆయిల్, సెరికల్చర్ సాగువైపు మళ్ళించాలని జగ్గారెడ్డి సూచించారు. భవిష్యత్తులో రైతులు అధిక ఆదాయాలు ఆర్జించేందుకు పంట మార్పిడి తప్పదన్నారు. వరివేద సాగు, మల్బరీ సాగు, ఆయిల్ ఫామ్ తోటలు విరివిగా పెంచేలా రైతన్నలకు ఆధునిక పద్ధతుల గురించి అవగాహన కల్పించాల్సిన పెద్ద బాధ్యత ఆత్మ కమిటీపై ఉందన్నారు. రైతులకు బ్యాంకుల్లో అప్పులు కాదు.. నిల్వ ఉండేలా రైతు శ్రేయస్సు పై ఆత్మ కమిటీ నాయకులు కృషి చేయాలన్నారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



రైతు భరోసా పై అవగాహన

నవతెలంగాణ-వట్‌పల్లి

మండల పరిధిలోని ఖాదిరాబాద్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మెన్ వినోద్ గౌడ్ అధ్యక్షతన రైతు భరోసా అవగాహన సర్వసభ్య సమావేశాన్ని పీఏసీఎస్ కార్యదర్శి శ్రీకాంత్ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మం డల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ చౌహాన్ ముఖ్య అతి థిగా పాల్గొని మాట్లాడుతూ.. రైతు భరోసా పథకాన్ని స్వాధీ నం చేసుకోవాలన్నారు. త్వరలోనే రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ కృష్ణమూర్తికి ఘన సన్మానం

నవతెలంగాణ-సంగారెడ్డి

డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ కృష్ణమూర్తిని ఘనంగా సన్మానించారు. వట్‌పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుక్స్, స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కృష్ణమూర్తి హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నప్పటి నుంచే లక్ష్యం పెట్టుకుని చదవడం అలవర్చుకోవాలన్నారు. ఇష్టంతో చదివితే ఏదైనా సాధించవచ్చునన్నారు.లయన్స్ క్లబ్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎన్ఆర్ కళాశాల హాస్టల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఎమ్మెన్నార్ యజమాన్యం లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు కనీసం నాణ్యమైన భోజనం పెట్టలేక్లేదని.. వెంటనే సదరు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అధికారి ధరమేదర్‌కి సోమవారం వినతిపత్రం అందజేశారు. కళాశాల హాస్టల్‌ను సందర్శించి పరిశీలించిన తర్వాత హాస్టల్ యజమాన్యం పై చర్యలు తీసుకుంటానని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, వ్యాకాస జిల్లా కార్యదర్శి నర్సింలు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజయ్య, లు మాట్లాడుతూ.. ఎమ్మెన్నార్ కళాశాల హాస్టల్‌లో కుళ్ళిపోయిన కూరగాయలతో హాస్టల్ నడిపిస్తున్నారన్నారు. హాస్టల్‌లో ఒక్కొక్క విద్యార్థి నుంచి నెలకి రూ.5000 వసూలు చేస్తున్నా.. నాణ్యమైన భోజనం పెట్టడం లేదన్నారు. ఈ క్రమంలోనే 20 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిందన్నారు. అధికారులు స్పందించి వెంటనే కళాశాలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, కార్తీక్ ,రవి అనిల్, డీవైఎఫ్ఐ నాయకులు, కుమార్, కేవీపీఎస్ జిల్లా నాయకులు మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సెహగల్ ఫౌండేషన్ వారు మహిళ రైతులకు శిక్షణ



నవతెలంగాణ-చేగుంట

ఉమ్మడి చేగుంట మండలంలోని కాసాన్ పల్లి గ్రామంలోని మహిళా రైతులకు సెహగల్ ఫౌండేషన్ హైటెక్ సీడ్ కంపెనీ వారు సూక్ష్మపోషకాలు, పురుగు, కలుపు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ లీడ్ వాణి మాట్లాడుతూ సమయానికి వరి నాట్లు వేయాలని చాలునాటు పద్ధతిలో వరిని సాగు చేయడం ద్వారా ఎకరానికి రెండు లక్షల మొక్కలను సాగు చేయవచ్చు, తద్వారా అధిక దిగబడులను సాదించవచ్చాన్ని తెలియజేసారు. అసిస్టెంట్ ప్రోగ్రాం లీడ్ అవినాష్ మాట్లాడుతూ మెరుగైన యాజమాన్య పద్ధతులను పాటించడం వలన అధిక దిగుబడులు సాదించవచ్చాన్ని తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వారు ఫీల్డ్ అసిస్టెంట్స్ విజయ్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేటలోని ఐకేపీ స్త్రీ శక్తి భవనంలో అర్హులైన లబ్ధిదారులకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణిలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని స్థానిక తహశీల్దార్ గ్రేసీ భాయికి సూచించారు. ప్రభుత్వ భూములు ఎవరైనా ఆక్రమిస్తే విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పాత రికార్డుల ప్రకారం అర్హులైన రైతులకు భూముల విషయంలో విచారణ చేపట్టి న్యాయం చేయాలన్నారు. పెద్ద శంకరంపేటలో 500 నూతన గృహాలు నిర్మించేందుకు ప్రభుత్వ భూములను గుర్తించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ తహశీల్దార్ గ్రేసీ బాయ్ నాయకులు, రాయిని మధు నారాయణ గౌడ్, అలుగుల సత్యనారాయణ, ఆర్యన్, సంతోష్ కుమార్, దాచ సంగమేశ్వర్, రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతమైన పాలనే లక్ష్యం

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

మెదక్ జిల్లాలో సమర్థవంతమైన పాలనే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖలతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈఆఫీస్ ద్వారా అన్ని శాఖల ఫైల్స్ సర్క్యూలేట్‌కు ఆగస్టు-15 డెడ్ లైన్ అని, 3వ తేది జులై నుంచి ఎంపిక చేయబడిన 16 శాఖలతో ఈఆఫీస్ ప్రారంభిస్తామని తెలిపారు. సమర్థవంతమైన పాలన కోసం జిల్లా కలెక్టర్ అధికారులకు సమావేశం ద్వారా పలు ఆదేశాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో వారి వారి శాఖల ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలు అందించడానికి చిత్తశుద్ధితో పనిచేయాలని, ఇందుకుగాను క్షేత్రస్థాయి అధికారులు సమయపాలన తప్పనిసరని డివిజనల్ స్థాయి, మండల స్థాయి అధికారులు తమ పని విధానంపై ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. క్షేత్రస్థాయి అధికారుల పర్యటనలు ప్రత్యేకంగా ప్రొఫార్మా ఇవ్వడం జరుగుతుందని మంగళవారం సాయంత్రం వరకు ఈ ప్రొఫార్మా నింపి అందించాలని చెప్పారు. క్షేత్రస్థాయి పర్యటన అధికారులు టూర్ డైరీ తప్పనిసరిగా మెయింటైన్ చేయాలన్నారు చెప్పారు. ముఖ్యంగా ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో కనపడటం లేదని గుర్తించడం జరిగిందన్నారు. సోమవారం మినహా మిగతా రోజులన్నీ తాను క్షేత్రస్థాయి పర్యటనలోనే ఉంటానని ఏ ఒక్క అధికారి అయిన విధులు పట్ల అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు పగడ్బందీగా చర్యలు చేపట్టామని, ఇందుకుగాను వాటర్ బాటిల్స్ ద్వారానీటి సరఫరా చేయకుండా కలెక్టరేట్‌లోనే ప్రత్యేక వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలో ప్రత్యేకంగా కొనుగోలు చేసిన స్టీల్, గ్లాస్ వాటర్ బాటిల్స్‌ఉంచుకోవాలని వాటి ద్వారా వాటర్ ప్లాంట్ నుండి నీటిని తీసుకుని వెళ్లి సేవించాలన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఈ ఆఫీస్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు వివరించారు. ప్రతి ఫైలు కూడా ఈ ఆఫీస్ ద్వారా స్కాన్ చేసి భద్రపరచడమే కాకుండా నూతన ఫైల్స్ కూడా ఈ ఆఫీస్ ద్వారానే రావాలని నిబంధనలు విధించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో యూనస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్, డిఆర్డిఎపిడి





శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి విజయలక్ష్మి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కాలేజీకి వెళ్లి వస్తానని వెళ్లిన బాలిక అదృశ్యం



నవతెలంగాణ-మనోహరాబాద్

కాలేజీకి వెళ్లి వస్తానని ఇంటి నుంచి వెళ్లిన బాలిక తిరిగి రాకుండా అదృశ్యమైన సంఘటన చెట్లగౌరారం గ్రామంలో జరిగింది. బాలిక తల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మనోహరాబాద్ మండలం చెట్లగౌరారం గ్రామానికి చెందిన సాతుకూరి రేణుకకు కూతురు రమ్య (19) ఉంది. రమ్య గజ్వేల్ ప్రభుత్వ కాలేజీలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నట్లు తెలిపింది. శనివారం 29న ఉదయం 7 గంటల ప్రాంతంలో కాలేజీకి వెళ్లి వస్తానని ఇంటి నుంచి వెళ్లినట్లు తెలిపారు. తిరిగి సాయంత్రం వరకు కూడా ఇంటికి తిరిగి రాలేదని తెలిపారు. రమ్యకు ఫోన్ చేసినప్పటికి ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తున్నట్లు తెలిపారు. చుట్టుపక్కల స్నేహితుల వద్ద, బంధువుల వద్ద వెదికినా ఆచూకి దొరకలేదన్నారు. రమ్య ఇంటి నుంచి వెళ్లినపుడు ఆకుపచ్చ రంగు పూల డిజైన్ టాపు, మెరున్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నట్లు తెలిపారు. ఎత్తు 5.5 ఛామన ఛాయ కలర్, ఎరుపు రంగు కలేజి బ్యాగు ధరించి ఉన్నట్లు తల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్‌గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మొక్కలు నాటిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు



నవతెలంగాణ-తూప్రాన్

మొక్కలు నాటిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ప్రతి ఆదివారము నిర్వహించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ సోమవారం రోజున తూప్రాన్‌లోని అతి పురాతనమైన గ్రామ దేవత తూప్రాన్ పట్టణానికి చివరగా ఉన్న నల్లపోచమ్మ ఆలయంలో శుభ్రం చేసి దాదాపు 50 మొక్కలు నాటి, వాటి రక్షణ కోసం ట్రీ గార్డులు ఏర్పాటు చేయడం జరిగింది. దేవాలయ ఆవరణ ప్రశాంతంగా ఉండాలి, ప్రకృతిని రక్షించడమే బాధ్యతగా ఈ మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్వయంసేవకులు విద్యా వైద్య వెంకటనారాయణ,పెద్దలు, చిన్నలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సేవ చేసేందుకు అవకాశం కల్పించిన ప్రజలకు కృతజ్ఞతలు

వైస్ ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు



నవతెలంగాణ-నర్సాపూర్

ఐదు సంవత్సరాల పాటు ఎంపీటీసీగా, వైస్ ఎంపీపీగా గ్రామాలలోని ప్రజలకు సేవ భాగ్యం కల్పించినందుకు నర్సాపూర్ మండల పరిధిలోని చిన్న చింతకుంట పెద్ద చింతకుంట గ్రామాల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వైస్ ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు తెలిపారు. సోమవారం ఆయన నర్సాపూర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చిన్నచిత్తకుంట, చితకుంట గ్రామ ప్రజలు తనను ఎంపీటీసీగా గెలిపించడంతో తనకు వైస్ ఎంపీపీగా అవకాశం వచ్చిందన్నారు. వైస్ ఎంపీపీగా ఐదు సంవత్సరాలపాటు ప్రజలకు మంచి సేవలు అందించానని అన్నారు. తను ఎప్పటికీ చిన్న చింతకుంట, పెద్ద చింతకుంట గ్రామ ప్రజల మేలు మరవలేనని ఆయన గుర్తు చేశారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధి బూరుగుపల్లిలో సోమవారం చోటు చేసుకుంది. హవేలి ఘనపూర్ ఎస్ఐ ఆనంద్ గౌడ్ తెలిపిన వివరాలు గ్రామానికి చెందిన మారెల్లి ఆనంద్ రాజ్(28) మృతి చెందాడు. మృతుడు ఆనంద్ రాజ్ కొంతకాలంగా కామారెడ్డి పట్టణంలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగించేవాడు. ఆదివారం రాత్రి కుటుంబ సభ్యులతో భోజనం చేసి పాత ఇంటి వద్ద ఆనంద్ రాజ్ నిద్రించాడు. ఈ క్రమంలో సోమవారం ఆనంద్ రాజ్ ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు అక్కడికి వెళ్లి చూడగా తలుపులు తెరవలేదు. చీరతో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి పోచయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైతు భరోసాపై సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో కల్వకుంట గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు భరోసా పై సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సోమవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిఓ కరుణ, మండల వ్యవసాయఅధికారి రాజ్ నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు భరోసా అమలుపై రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. 10 ఎకరాల లోపు వ్యవసాయం ఉన్న రైతులు, వ్యవసాయం చేసే రైతులకు మాత్రమే రైతు భరోసా కల్పించాలని, ఇన్కమ్ టాక్స్ సంబంధం లేకుండా చిన్న సన్నకారి రైతులకు కూడా సకాలంలో రైతు భరోసా అందించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు బాపురెడ్డి, అందే కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసా రాజేశం, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు కావేరి, శ్రీలత, సీఈవోలు శోభారాణి, గోపాల్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు సుధాకర్ రెడ్డి, అబ్దుల్ అజీజ్, శ్రీనివాస్ గౌడ్, రాజ్యం, రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మహేందర్ గౌడ్, యాదవ రెడ్డి, రేణుక, రైతులుమావురం రాజు, వై వెంకటేశం, చిన్న అంజ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

అంటు వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు పాటించాలి



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఆర్ఎంపి వైద్యులు బందారు బాలేష్

నవతెలంగాణ-మనోహరాబాద్

రానున్న వర్షాకాల సీజన్‌లో అంటు వ్యాధులు ప్రభల కుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మనోహరాబాద్ మండల ఆర్ఎంపి వైద్యుల సంఘం అధ్యక్షులు ఆర్ఎంపి వైద్యులు బండారు బాలేష్ సూచించారు. డాక్టర్స్ డేను పురస్కరించుకుని 'నవతెలంగాణ'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వర్షాకాల సీజన్‌లో అంటువ్యాదులు ప్రభలే ఆస్కారం ఉంటుందని ప్రజలంతా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే ప్రతి నిత్యం చేతులను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలం కావడంతో డయోరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని పరిసరాల పరిశుభ్రతతో వాటిని నియంత్రిచ వచ్చున్నారు. ఇంటిలో ఉండే నీటి తొట్టిలలో కానీ సైకిల్ ట్యూబల్‌లలో కాని నీరు నిలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పటి కప్పుడు నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిలువ ఉంటే వాటిలో దోమలు, ఈగలు పెరిగి దాంతో అంటు వ్యాదులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. దోమలు ఈగలు రావడంతో డెంగ్యూ, విషజ్వరాలు వచ్చే అవకాశం ఉంటుందని నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి వారం ఇంటిలో స్వచ్ఛతను పాటించాలని నిలువ ఉన్న నీటిని తీసేయాలని ఆయన ప్రజలకు సూచించారు. వర్షాకాలం సీజన్ కావడంతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేదంటే అంటు వ్యాదులు ప్రభలే ఆస్కారం ఉంటుందని ప్రజలు పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంగా ఉండాలని ఆర్ఎంపి వైద్యులు బండారు బాలేష్ పేర్కొన్నారు.

రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తాం

- పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

రైతులందరి అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామని పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి అన్నారు. రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ పీఏసీఎస్ అత్యవసర సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించడం జరిగినది. అన్నదాతల అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా చైర్మన్ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ప్రజాధనం వృధా కాకుండా ఉండేందుకు అర్హులైన రైతులకు రైతుభరోసా అందించేందుకు రైతు అభిప్రాయ సేకరణ చేపట్టడం జరిగినదని ఆయన అన్నారు. రైతుల అభిప్రాయం మేరకు 10 ఎకరాల రైతులకే పంట పెట్టుబడి సాయం రైతు భరోసా అందించాలని ప్రభుత్వానికి తీర్మానం కాపీని అందిస్తామన్నారు. ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా పంట పెట్టుబడి రైతుబంధు అందించడం జరిగినదని, ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా సన్న, చిన్నకారు రైతులకే కాకుండా కౌలు రైతులకు కూడ అందించాలని సూచించారు. రైతు రక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్ 10 ఎకరాల రైతులకు రైతు భరోసా ఇవ్వాలని, కౌలు రైతులకు కూడ వర్తింపజేయాలనీ రైతుల తరుపున వినతిపత్రం అందజేశారు. 10 ఎకరాలున్న రైతులకే రైతు భరోసా ఇవ్వాలని మెజారిటీ రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, మండల వ్యవసాయ అధికారి లావణ్య, డైరెక్టర్లు కొత్తపేట యాదగౌడ్, చెవుటి నర్సిములు, వీరాస్వామి, సునీతా బిక్షపతి రెడ్డి, పెంటగౌడ్, అంజిరెడ్డి, సీఈఓ మధు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, రవి నాయక్, బండారి గంగాధర్, పాపయ్య చారి, రైతు రక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు మైసయ్య యాదవ్, పాల్గొన్నారు.

గ్రామాలలో సమస్యలు పరిష్కరించే దిశగా పని చేయాలి

- మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా
- సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి
- సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పనిచేసి గ్రామాలలోని సమస్యలను పరిష్కరించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో నర్సాపూర్ మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా ఆయా శాఖలకు చెందిన అధికారులు వారి శాఖల ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. ముందుగా ఎంఈఓ బుచ్యా నాయక్ మాట్లాడుతున్న సమయంలో ఎంపీటీసీ ఆంజనేయులు గౌడ్ కలగజేసుకొని ప్రైవేటు పాఠశాలల్లో విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పేరట అధిక డబ్బులు వసూలు చేస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని. ఎంపీటీసీ ఆంజనేయులు గౌడ్ అన్నారు. అదేవిధంగా మండల తహసీల్దార్ కమలాద్రి మాట్లాడుతుండగా ఎంపీటీసీలు శ్రీనివాస్ గుప్త, ఆంజనేయులు గౌడ్‌లు మాట్లాడుతూ మండల పరిషత్‌కు చెందిన భూములు అక్రమనకు గురి కాకుండా సర్వే చేసి అట్టి భూములకు హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ శాఖ ఏఈ రాజ్ కుమార్ మాట్లాడుతు సమయంలో విద్యుత్ శాఖకు సంబంధించిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఎలక్ట్రిక్ పోల్స్ తదితర సామాగ్రిని సిద్దిపేట నుంచి కొనుగోలు చేయాలంటే రైతులకు భారంగా మారిందని సిద్దిపేట్ స్టోర్స్‌ను సంగారెడ్డికి మార్చాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా ప్రజలకు చేరే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. ఐదు సంవత్సరాల నుంచి ఎంపీటీసీలు ప్రజలకు అందిస్తున్న సేవలు మరవలేన్నారు. పదవి పోయినంత మాత్రాన ప్రజలకు సేవలు అందించడం ఎంపీటీసీలు మరువద్దన్నారు. అనంతరం ఎంపీటీసీలను ఎమ్మెల్యే సునీత రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, జడ్పిటిసి బబ్యా నాయక్, ఎంపీపీ ఉపాధ్యక్షులు వెంకట నర్సింగ్ రావు, తహసీల్దార్ కమలాద్రి, ఎంపీడీవో మధులత, మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్, ఆయా శాఖలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీలకు ఆత్మీయ వీడుకోలు





నవతెలంగాణ-నార్సింగి

ఎంపీటీసీల పదవీకాలం ఈ నెల 4న ముగియనుండడంతో సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఇంచార్జీ ఎంపిడిఓ చిన్నారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీటీసీలకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిందం సబితా రవీందర్, వైస్ ఎంపీపీ సుజాత శంకర్, ఎంపీటీసీలు ఆకుల సుజాత మల్లేష్ గౌడ్, సత్యనారాయణ, సంతోషా గొండాస్వామి, కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఇల్యాస్ పాషా లకు ఎంపిడిఓ చిన్నా రెడ్డి, గతంలో నార్సింగి ఎంపిడిఓగా విధులు నిర్వహించిన ప్రస్తుత పుల్కల్ ఎంపిడిఓ ఆనంద మేరీ, మండల గ్రామాల తాజా మాజీ సర్పంచులు, పలు శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుల్కల్ ఎంపిడిఓ ఆనంద మేరీ మాట్లాడుతూ తన 25సం.. పదవీకాలంలో ఇంత మంచి కార్యవర్గాన్ని చూడలేదన్నారు. ఐదు ఎంపీటీసీలకు నలుగురు మహిళలే ఉన్నారని, ఇది మహిళా సాధికారతకు నిదర్శనమన్నారు. వారు తమ పదవులకు తగిన న్యాయం చేశారని కొనియాడారు. వైస్ ఎంపీపీ సుజాత శంకర్ మాట్లాడుతూ గతంలో ఎంపీటీసీలకు ప్రజలలో గుర్తింపు ఉండేది కాదని, ఎంపీటీసీలకు మండలంలో గుర్తింపు తెచ్చిన తొలి కార్యవర్గం తమదేనన్నారు. తమకు అన్ని వర్గాల నాయకులు, ప్రజలు, అధికారులు సహకారాలు అందాయని అందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఎంపీపీ సబితా రవీందర్ మాట్లాడుతూ రాజకీయాలలో అడుగు పెట్టిన తొలి నాళ్లలోనే తనను గుర్తించి దుబ్బాక దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి బీఆర్ఎస్ పార్టీ బీ ఫారం ఇచ్చి గెలిపించి ఎంపీపీ చేశారని కృతజ్ఞతలు చెప్తూ గుర్తు చేసుకున్నారు. తన పదవి కాలం మొత్తంలో తన భర్త ఎంతో సహకరించారని, కుటుంబ భాధ్యత తన పై వేసుకుని, ఎంపీపీగా ఎన్నుకున్న ప్రజలకు న్యాయం చేయాని చెప్పారన్నారు. కొత్తగా ఏర్పడిన మండలం, చిన్న మండలమైనా సాధ్యమైనంత నిధులను తెచ్చి మండలాన్ని అభివృద్ధి పథం లోకి నడిపించామని, అందుకు నాయకులు, ఎంపీటీసీలు, ఎంపిడిఓలు పూర్తి సహకారం అందించారని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఇంకా సాధించల్సినవి చాలా ఉన్నాయని, భవిష్యత్తులో మళ్ళీ గెలిచి పూర్తి చేస్తానని అన్నారు. తన పదవీకాలంలో ప్రజల ప్రేమానురాగాలను గెలిచుకున్నామని, అందుకు సంతోషంగా ఉన్నా పదవి కాలం ముగియనుండడం బాధ కలిగిస్తోందన్నారు. తనకు, తన కార్యవర్గానికి సహకారం అందించిన నాయకులకు, అధికారులకు, మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి ఎంపిడిఓ చిన్నా రెడ్డి, పుల్కల్ ఎంపిడిఓ ఆనంద మేరీ, ఎంపీపీ సబితా రవీందర్, వైస్ ఎంపీపీ సుజాత శంకర్, ఎంపీటీసీలతో పాటు మండల వైద్య అధికారి డాక్టర్ వై రవి కుమార్, ఎంపీఓ నరేష్, ఏపీఓ రాజేశ్వర్ గౌడ్, ఏంఎన్ఓ రామకృష్ణా, టెక్నికల్ అసిస్టెంట్ స్వామి, వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, అధికారులు, తాజా మాజీ సర్పంచులు షరీఫ్ షేక్, చత్రియా నాయక్, సుజాతా శ్రీనివాస్, అనందాస్ మహేశ్వరి నరేష్, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపన విద్యతోనే సాధ్యం



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

సమ సమాజ స్థాపన విద్యతోనే సాధ్యమవుతుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి అన్నారు. సోమవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని చీలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్ర చారి ఉద్యోగ విరమణ అభినందన సభలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన బోధనను అందించాలని. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రస్తుత ప్రభుత్వం 22,000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించిందని పేర్కొన్నారు. ఎక్కడ ఉపాధ్యాయుల అవసరమో అక్కడ ఉపాధ్యాయులను నియమించడం జరుగుతుందన్నారు. 6000 మంది ఎస్జిటి ఉపాధ్యాయ మిత్రులకు త్వరలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి లభిస్తుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

విద్యలో ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి

నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నవతెలంగాణ పెద్ద శంకరంపేట్ విద్యలో ప్రమాణాలు ప్రామాణికత పెంచేందుకు ప్రస్తుత ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. ప్రమోషన్లు లేకపోవడంతో ఉపాధ్యాయులు ఎంతో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో క్రమశిక్షణ దేశభక్తితో కూడిన విద్యను ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం విద్య వైద్యం వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, పిఆర్టియు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, మెదక్ జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ, మాజీ ఎంపీపీ బాసర రాజు పేట మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, నాయకులు రాయిని మధు నారా గౌడ్, రాజేందర్ గౌడ్, దాచ సంగమేశ్వర్, ఆర్యన్ సంతోష్ కుమార్, ఆయా ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు చంద్ర ప్రకాష్, కెవి రవీందర్, శ్రీనివాస్, మారుతి, విజయ్ కుమార్, సంగమేశ్వర్, వెంకటేశం, రాజేశ్వరరావు, సుభాష్, విఠల్, గోపి, ప్రసన్న, రామకృష్ణ గౌడ్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయులందరిని తొందరగా రిలీవ్ చేయాలి

నవతెలంగాణ-చేగుంట

బదిలీ అయిన ఉపాధ్యాయులందరినీ వెంటనే రిలీవ్ చేయాలని తపస్సు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నావత్ సురేష్ డిమాండ్ చేశారు. చేగుంట మండల కేంద్రంలోని తపస్ కార్యాలయంలో తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ మాట్లాడుతూ బదిలీ అయిన ఎస్‌జిటి ఉపాధ్యాయులను విడుదల చేసే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని, టీచర్లు లేని చోట ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలని, ప్రాథమికోన్నత పాఠశాలలలో ఉన్న ఎస్‌జిటి ఉపాధ్యాయులను కూడా రిలీవ్ చేయాలని, ఈ బదిలీలు కాగితాల మీద బదిలీలుగా మాత్రమే ఉన్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్, తపస్ నాయకులు చక్రవర్తి, జ్ఞానేశ్వర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం

- మెదక్ జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి





నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఎస్పీ డాక్టర్ బాలస్వామి అన్నారు. సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి డా. శ్రీ.బి.బాలస్వామి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్న నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండలం హైదర్ గూడ గ్రామానికి చెందిన ఆండాలు తనకు 2003 సంవత్సరంలో అదే గ్రామానికి చెందిన మహేష్ తో అందరి సమక్షంలో వివాహం జరిగిందని,మాకు ఒక పాప ఒక బాబు ఉన్నారని గత 03 సంవత్సరాల నుండి నన్ను నా భర్త అదనపు కట్నం కోసం వేదిస్తున్నాడని మా పాప తన భర్త దగ్గరనే ఉన్నదని తాను తన బాబుతో తూప్రాన్‌లో కిరాయికి ఉంటున్నామని మా తల్లితండ్రులు భూమి ఇస్తామని అన్నారని అయినా కానీ వినడం లేదని తనని మానసికంగా శారీరకంగా వేదిస్తూ అదనపు కట్నం తేవాలని అంటున్న నా భర్త పై చట్టపరమైన చర్య తీసుకుని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని చిన్న తూప్రాన్ సి.ఐ ఆదేశించారు. శివంపేట మండలం లింగోజీగూడ గ్రామానికి చెందిన దొంతి సుజాత మా మామ గ్రామంలో విఆర్ఏ విదులు నిర్వహిస్తుండే వాడని ఆయన తర్వాత మా పెద్ద కుమారుడు విఆర్ఏ విదులు నిర్వహించేవాడని ప్రస్తుతము రికార్డు సహాయకునిగా పని చేస్తున్నాడని మా పాలివారు మాకు రావాల్సిన భూమి భాగం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తు పట్టా భూమి దున్నుతున్నారని కావున వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని శివంపేట ఎస్.ఐ కి ఆదేశించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై దృష్టి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి సమస్యలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లుతో కలిసి ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు అందిన దరఖాస్తులు స్వీకరించి పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పాలనలో ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రధాన ధ్యేయమని తమ పరిధిలో ఉన్న సమస్యలను ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పరిశీలించడం జరుగుతుందని లేని పక్షంలో పరిష్కారం కాని సమస్యపై లబ్దిదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన చేయాలని అన్నారు. ఈరోజు ప్రజావాణిలో భూ సంబంధిత సమస్యలు-53, 2-17, పింఛన్లు 36, ఉపాధి ఉద్యోగ అవకాశాలు-05, ఇతర సమస్యలు-96 మొత్తం-197 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన భూంపల్లి నూతన ఎస్ఐ హరీష్ గౌడ్



నవతెలంగాణ-మిరుదొడ్డి

భూంపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా హరీష్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై హరీష్ మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బీ.అనురాధ కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐను కమిషనర్ అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు.

వైద్య కళాశాలలో ఘనంగా డాక్టర్స్ డే



నవతెలంగాణ - సిద్దిపేట: డాక్టర్స్ డే సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ కేక్ కట్ చేసి, వైద్యులు ఒకరికొక్కరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో గొప్పది అన్నారు. రోగుల యొక్క వ్యాధులను న్యాయం చేయడంలో వైద్యుల పాత్ర గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మార్గరెట్, అపర్ణ, పరం జ్యోతి, అమృత, రాజు, సదానందం, అనుపమ, చందర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కాంగ్రెస్ నాయకులు మామిడి కృష్ణ



నవతెలంగాణ- గజ్వేల్

సంక్షేమ పథకాలు అమలు కాంగ్రెస్ తోనే సాధ్యమని గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు మామిడి కృష్ణ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని ఆయన అన్నారు. సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు అందేలా కార్యకర్తలను కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వరం గా మారిందన్నారు. ఉచిత విద్యుత్, రూ.500కు గ్యాస్ పంపిణీ గతంలో ఏ ప్రభుత్వంతో సాధ్యం కాని పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రాబోవు అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది ఆయన చెప్పారు.

దేవాలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మిరుదొడ్డి

జ్యేష్ఠ మాసం దశమి ప్రయుక్త సోమవారం సందర్భంగా మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. శివుడిని పూజిస్తే ఆయువారోగ్యములు కలుగుతుందని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండి సుభిక్షంగా ఉండాలని లోకసంరక్షణార్థం పూజ కార్యక్రమాలు జరిగాయి అని పురోహితులు విఠాల రాజ పున్నయ్య శర్మ గారు తెలిపారు. భక్తులచే సామూహికంగా అభిషేకం, అన్న పూజ కార్యక్రమం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో చంద్రశేఖర్ శర్మ, రమేష్ శర్మ, భిక్షపతి, ప్రభాకర్, ఆంజనేయులు, మల్లికార్జున, లింగం, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చార్టర్ అకౌంటెంట్స్ డే



నవతెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట వాసవి క్లబ్, యూత్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, చార్టర్ అకౌంటెంట్స్ డే నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షులు చకిలం రవి, హరి కిరణ్‌లు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు రవిచంద్రన్ ఆదేశానుసారము వైద్యులు దొంతుల బాల సునీల్, చార్టర్ అకౌంటెంట్స్ కాపార్తి లింగేష్‌లను ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చింత రాజేంద్రప్రసాద్, పీఆర్ఓ సోమ దుర్గయ్య, అయిత శంకర్, పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద సోమవారం డాక్టర్స్ డే, చాటర్ అకౌంట్స్ డే సందర్భంగా డాక్టర్స్ కు, చాటర్ అకౌంట్స్ వారికి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్, వాసవి వనిత క్లబ్, ఆధ్వర్యంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న.రాజమౌళి మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలు అభినందనీయం అని సమాజసేవలో ముందు వరుసలో ఉంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, డాక్టర్ లింగం, డాక్టర్ మల్లయ్య, సిద్ది బిక్షపతి, ఎర్రం శ్రీనివాస్, కొమర వెళ్ళి శంకరయ్య, ఉప్పల కృష్ణమూర్తి,గుడాల రాధాకృష్ణ, నగేంద్రం, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి సిద్ది నవీన్, వాసవి యూత్ అధ్యక్షుడు జిల్లా ప్రసాద్, కైలాస ప్రశాంత్, ఉమేష్, వనిత క్లబ్ అధ్యక్షురాలు మర్యాల అనిత, జనరల్ సెక్రెటరీ తేరాల పద్మ, కోశాధికారి మహంకాళి చంద్రకళ, పీఆర్ ఓ జగ్గయ్యగారి లత, డాక్టర్స్, వాసవి క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లి ఎస్ఐగా ఎల్. రాజు గౌడ్



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా ఎల్. రాజు గౌడ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట ఏస్ఐ గా పనిచేసి కొమురవెల్లికి బదిలీపై వచ్చారు. అనంతరం సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధను కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా అభినందించిన కమిషనర్ శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, మండల ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.



ప్రభుత్వాసుపత్రిలో ఘనంగా డాక్టర్స్ డే



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులు కేక్ కట్ చేసి సంబ రాలు జరుపుకున్నారు. వైద్యులు ఒకరికొక్కరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సదానందం, కిషోర్, చందర్, శోభ తదితరులు పాల్గొన్నారు.

గౌడ హక్కుల పరిరక్షణ సమితి సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా వెంకట్ గౌడ్



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన సర్దార్ పంజాల వెంకట్ గౌడ్, గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం జాతీయ అధ్యక్షులు నక్క కృష్ణగౌడ్ నియామక పత్రాన్ని వెంకట్ గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూ నాకిచ్చిన ఈ అవకాశం కులం అభివృద్ధికి తోడ్పాటు చేస్తానని గౌడ హక్కుల సాధనలో భాగంగా జరిగే ఏ పోరటామైన అందులో ముందుంటనన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నక్క మహేందర్ గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి మైసాని సుదర్శన్ గౌడ్, ఉపాధ్యక్షులు బూడిద లక్ష్మణ్ గౌడ్ కర్ణాటక ఇన్చార్జి మెరుగు రాజా గౌడ్, రాష్ట్ర సలహాదారులు సోమయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్స్ డే

నవతెలంగాణ- మర్కుక్

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ బీ.సీ. రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ వారు దేశవ్యాప్తంగా వైద్యుల సేవలను గుర్తిస్తూ వారికి డాక్టర్స్ డే ను ఘనంగా నిర్వహించారు.సోమవారం మండల కేంద్రమైన మర్కుక్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మైత్రి అల్వారి అద్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎం.దీపాను విద్యార్థుల సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం ఘనంగా సత్కరించారు. ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న జే. నర్సింలు సేవలను గుర్తించి సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు వెంకటేశం మాట్లాడుతూ డాక్టర్స్ డే నేపథ్యాన్ని తెలుపుతూ డాక్టర్ బీ.సీ రాయ్ గురించి వివరించారు.డాక్టర్ దీపా మాట్లాడుతూ తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని తన తల్లిదండ్రులు కూడా రైతులేలని పేద కుటుంబానికి వచ్చానని, డబ్బులు ఉన్నవారే వైద్యులవుతారు అన్నది అపోహ మాత్రమేనన్నారు, ఎవరైతే ఇష్టంతో కష్టపడి చదువుతారో వారు కచ్చితంగా డాక్టర్లు లాంటి ఉన్నత ఉద్యోగాలు పొందగలుగుతారని తెలిపారు. పేదరికం అనేది అడ్డు కానేకాదని మన మనస్సులో గట్టిగా అనుకోని ప్రయత్నిస్తే, ఏదైనా సాధ్యమవుతుందని విద్యార్థులను ప్రోత్సహించారు. అదేవిధంగా ల్యాబ్ టెక్నీషియన్ నర్సింలు విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఎటువంటి అవసరం వచ్చిన



సహాయం చేయడం తాము ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ. వెంకటేశం, ఉపాధ్యాయులు నరహరి ప్రసాద్, నాగేశ్వరరావు, పద్మా రెడ్డి, రమేష్, శ్రీనివాసరావు, లయన్ రమణారావు, గణేష్ సిద్దయ్య, మాధవి, ఫౌజియా, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్‌కి ఘనంగా ఉద్యోగ విరమణ కార్యక్రమం

నవతెలంగాణ- గజ్వేల్

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల గజ్వేల్ బాలుర సముదాయం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపల్ గణపతిరావు తెలిపారు. ముందుగా కళాశాల యన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ భవాని స్వాగత మాటలు అందించగా, ఇంచార్జీ ప్రిన్సిపల్ గణపతి రావు అధ్యక్ష మాటలు తెలుపగా, ముఖ్య అతిథిలుగా సిద్దిపేట జిల్లా ఐడెంటిఫైడ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రసాద్, కేంద్ర సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షులు ప్రొఫెసర్ నందిని సిధారెడ్డి, గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఉమాషశి, సిద్దిపేట డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ పాపయ్య, చెప్యాల హరినాథ శర్మ, కళాశాల ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ నరేష్ బాబు, తలకొక్కుల లక్ష్మణ్, నేతి రాజమౌళి, డాక్టర్ పద్మ జ్యోతి, గోపాల్ రెడ్డి, సుభాస్ చంద్రబోస్, రాష్ట్రం లోని వివిధ కళాశాలల నుండి ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు విచ్చేసారు. అనంతరం కవి నందిని సిధారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్



బిడ్డగా, సిద్దిపేట డిగ్రీ కళాశాల విద్యార్థిగా, లెక్చరర్ గా, అదే కళాశాలలో ప్రిన్సిపాల్ గా నిర్వహించిన విధుల సామర్థ్యాన్ని వారి నిరాడంబరతనీ, సమయ పాలనని, సేవలని కొనియాడారు. సిద్దిపేట కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రసాద్ మాట్లాడుతూ సిద్దిపేట కళాశాలలో మాత్రమే కాకుండా గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రీనివాస్ రెడ్డి విజయాలను గుర్తు చేసి వారికి అభినందనలను తెలిపారు. అనంతరం కళాశాల బృందం, విచ్చేసిన అతిథులు ఘనంగా సన్మానించారు. శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు, ఆత్మీ యులు, స్నేహితులు, కళాశాల బృందం, విద్యార్థులు, యన్ సీసీక్యాండేట్‌లు, మీడియా మిత్రులు పాల్గొన్న ఈ కార్యక్రమం అతిథులకి సన్మానం, వందన సమర్పణతో ముగిసింది.

యావత్తు దేశం గర్వపడుతుంది

- టీ20 ప్రపంచ కప్ గెలిచినా టీం ఇండియా
- ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ -నంగునూరు

భారత్ వరల్డ్ కప్ గెలువడంతో 140 కోట్ల మంది ప్రజలు గర్వపడుతున్నారని ప్రముఖ సామాజిక కార్యకర్త, హుస్నాబాద్ భారతీయుడు పిడిశెట్టి రాజు పేర్కొన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామంలోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్‌తో పాటు టీమ్ సభ్యులందరికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆలయం వెలుపల భారత క్రికెట్ టీమ్ సభ్యుల ఫొటో పెట్టి జాతీయ త్రివర్ణ పతకంతో ప్రదర్శించి టీ20 ప్రపంచ కప్ గెలుచుకున్న టీమిండియాకు



శుభాకాంక్షలు తెలిపారు. ఫైనల్లో తీవ్ర ఒత్తిడిలోనూ భారత ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన చేశారన్నారు .కప్ సాధించి రిటైర్మెంట్ ప్రకటించడం కంటే గొప్ప అవకాశం మరొకటి ఉండదని చెప్పారు.కోహ్లీ, రోహిత్ శర్మ గొప్ప ఆటగాళ్లు, టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించినా వన్డే, టెస్టుల్లో మరిన్ని విజయాలు సాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోనాయిపల్లి గ్రామ ప్రజలు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా శంకరాచారి

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని నూతన లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా నారోజు శంకరాచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక లయన్ భవన్ యందు నిర్వహించిన కార్యక్రమంలో సంస్థాగత అధికారి, రెండవ ఉపాధ్యక్షుడు, జిల్లా గవర్నర్ మోర బద్రేశం సమక్షంలో నూతనంగా ఎన్నికైన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నారోజు శంకరా చారి, కార్యదర్శిగా బెజుగం విశ్వ ప్రసాద్, కోశాధికారిగా బోనాల రాజు ప్రమాణ స్వీకారం చేశారు. బెజ్జంకి లయన్స్ క్లబ్‌కు అంతర్జాతీయ గుర్తింపు ఉందని అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం అదృష్టమని శంకరా చారి ఆనందం వ్యక్తం చేశారు.ప్రజా సేవలో ముందుకు వెళుతూ గత సంవత్సరం కంటే మెరుగైన సేవలు సమాజానికి అందించి లయన్స్ క్లబ్ కీర్తిని వ్యాప్తి చెందేలా చేయాలని బద్రేశం సూచించారు. ఈ



కార్యక్రమంలో మల్టిపుల్ కౌన్సిల్ పాస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, రీజనల్ చైర్‌పర్సన్ సత్యనారాయణ రావు, జోనల్ చైర్‌పర్సన్ బోయినిపల్లి సరళ, పుల్లూరు ప్రభాకర్, నారెడ్డి సుదర్శన్, లచ్చిరెడ్డి, రవీంద్ర ప్రసాద్, మహేందర్ రెడ్డి, రాజయ్య, ఆర్పీ భరత్‌సింగ్, కొండ శ్రీనివాస్, వెల్ది సత్యనారాయణ, డాక్టర్ జానకి రాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి
- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ క్యాంప్

నవతెలంగాణ -గజ్వేల్

డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం గజ్వేల్ ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ క్యాంప్, అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డాక్టర్స్‌కు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ అందరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.



మనకు తల్లితండ్రులు జన్మనిస్తే పునర్జన్మను ప్రసాదించేది డాక్టర్లు అని మానవ రూపంలో ఉన్న డాక్టర్లు దైవంతో సమానం అని వారిని గౌరవించాలని అన్నారు. అలాగే నూతనంగా ఎన్నికైన లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ, లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రజ్ఞ కార్య వర్గం సభ్యులను అభినందించారు.

బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం రాజగోపాల్‌పేట గ్రామ సర్పంచ్ ఏల రాజేంద్ర తల్లి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందినది.ఈ విషయం తేలియగానే సోమవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు వారి కుటుంబాన్ని పరామర్శించారు.అదే విధంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న అదే గ్రామం మాజీ సర్పంచ్ నీల రాజవ్వను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని అన్ని విధాలా అండగా ఉంటానని భరోసానిచ్చారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌లు రాగుల సారయ్య, ఎడ్ల సోమిరెడ్డి, సొసైటీ చైర్మెన్ కోల రమేశ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రంగు రాజుగౌడ్, జాజల చందు, తదితరులు పాల్గొన్నారు.

లైన్స్ క్లబ్ అధ్యక్షుడికి ఘనంగా సన్మానం

నవతెలంగాణ-గజ్వేల్

లైన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లె మల్లేశంను ఘనంగా సన్మానించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో



బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత నర్సింగరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ మల్లేశం మరింత ఉన్నంత పదవులకు ఎదగాలని ఆయన ఆశించారు. భారత రాష్ట్ర సమితి పార్టీలో కీలక నాయకులుగా పనిచేస్తున్న మల్లేశంకు లైన్స్ క్లబ్ అధ్యక్షులుగా పదవి దక్కడం మా అందరికీ సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మామిడి శంకర్, కరీం, అశోక్ గౌడ్, ఉమర్, నాగరాజు గౌడ్ తదితరులు ఉన్నారు.

అక్బర్ పేట్ భూంపల్లి నూతన ఎస్ఐ గా వి.హరీష్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్‌పేట భూంపల్లి మండలం నూతన ఎస్ఐగా వీ.హరీష్ సోమవారం బాధ్యతల స్వీకరించారు.సిరిసిల్ల లో విధులు నిర్వహించిన ఎస్ఐ వీ.హరీష్ బదిలీ పై అక్బర్ పేట భూంపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చారు.ఇంతకుముందు అక్బర్ పేట్ లో విధులు నిర్వహించిన ఎస్ఐ వీ.రవికాంత్ మెదక్ జిల్లా శివంపేట ఎస్ఐగా విధులు నిర్వహించిన సమయంలో ఓ కేసులో అవకతవకాలకు పాల్పడిన కారణంగా అక్బర్ పేట్ లో విధులు నిర్వహించిన ఎస్ఐ వి.రవికాంత్ ను మెదక్ మల్టీ జోన్ 1 ఐజీపీ ఎ.వీ రంగనాథ్ సస్పెండ్ చేశారు. అక్బర్‌పేట భూంపల్లి మండలం నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వీ.హరీష్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నేరాలను అదుపులో ఉంచడానికి, తన వంతు కృషి చేస్తానని ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన చాట్లపల్లి మల్లేశం (56) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం ఈ విషయం తెలుసుకున్న వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్, బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించి, రూ.5 వేల అర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట చేబర్తి మాజీ సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్, మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు జాలని బాలనర్సయ్య, తదితరులున్నారు.



పాలే యాదమ్మ కుటుంబానికి

మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన పాలే యాదమ్మ (57) ,ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం ఈ విషయం తెలుసుకున్న మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించి, రూ.5 వేల అర్థికసహాయం అందజేశారు. ఆయన వెంట వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్, చేబర్తి మాజీ సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్, మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు జాలని బాలనర్సయ్య, తదితరులున్నారు.



కీర్తి కనకయ్య కుటుంబానికి

మండలంలోని చేబర్తి గ్రామానికి చెందిన కీర్తి కనకయ్య (30) ఓ ప్రయివేట్ కంపెనీలో సెక్యూరిటి గాడ్ గా పనిచేస్తూ జీవనం కొనసాగించేవాడు.ఏడాది క్రితం కంపనీలో గొడువ జరుగుతున్న క్రమంలో ఇరువురును అపుతున్న క్రమంలో ఇనుపరాడుతో తనమీద బలంగా కొట్టారు.దీంతో అయన సంవత్సరాల కాలం పాటు కోమాలోకి వెళ్ళాడు.బుధవారం స్థానిక ప్రజాప్రతినిధులు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కర్యక్రమంలో మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్, చేబర్తి మాజీ సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్, మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు జాలని బాలనర్సయ్య, తదితరులున్నారు.

ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-నంగునూరు

ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు చౌడుచెర్ల వెంకట్రామిరెడ్డి, భారతీయ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రజినీకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నంగునూరు తహసీల్దార్ జీ.సరితకు బీజేపీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్‌ల్లో చెప్పినటువంటి 6 హామీల్లో ఒకటి రైతు రుణమాఫీ 2023 డిసెంబర్ 9వ తేదీన ప్రతి ఒక్క రైతు ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు అర్థం పర్థం లేని ఆంక్షలను పెట్టి కాలయాపన చేయడం సరికాదన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే రెండు లక్షల రుణమాఫీ ఒక్కో రైతు ఖాతాలో జమ చేయాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రజినీకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సతీష్, యాదగిరి, పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబనికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-జగదేవ్‌పూర్

జగదేవ్‌పూర్ మండల కేంద్రమైన జగదేవ్‌పూర్ లో గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందిన రాచకొండ నాగమ్మ (68) అనే వృద్ధురాలి కుటుంబ సభ్యులకు మండల రజక సంఘం నాయకులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం పలువురు రజక సంఘం నాయకులు మాట్లాడుతూ మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో ఆపదలో ఉన్న రజక కుటుంబాలకు ఆర్థికంగా చేయుతనందిస్తున్నామని తెలిపారు.



కార్యక్రమంలో మండల రజక సంఘం ఉపాధ్యక్షుడు రాచకొండ యాదగిరి, అలిరాజపేట రజక సంఘం మాజీ అధ్యక్షుడు రాచమల్ల నర్సింలు, అక్కరాజు కనకయ్య, రాజయ్య, రాచకొండ శ్రీను, వరమడ్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములపై అక్రమార్కుల కన్ను

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రామవరం గ్రామ పరిధిలో ఉన్నటువంటి సర్వేనెంబర్ 176, 225 సర్వే నెంబర్‌లో గల అసైన్డ్ భూములపై కొంతమంది వ్యక్తులు కన్నేసి చదును చేస్తూ, అట్టి భూములను ఎలాంటి పట్టా లేకుండా పేద ప్రజలకు అమ్ముతూ, మోసాలకు పాల్పడుతున్నారని రామవరం ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ అన్నారు. ఈ భూములపై సర్వే చేయించాలని అక్కన్నపేట తహసీల్దార్ ఇటుకూరి అనంతరెడ్డికి సోమవారం వినతి పత్రం అందించారు. గత కొన్ని సంవత్సరాల నుంచి 176, 225 సర్వే నెంబర్‌లో ఎంతోమంది పేదలు మోకాపై ఉన్నారని, వారికి సరైన పట్టాలు అందజేయాలని కోరారు. పట్టాలు లేకపోవడంతో కొంతమంది అక్రమార్కులు అదే భూమిని కబ్జా చేసి భూ దందాలకు పాల్పడుతున్నారని, దీనివల్ల పేద ప్రజలకు నష్టం కలుగుతుందని అన్నారు. ఈ విషయమై తాహసీల్దార్



అనంతరెడ్డి స్పందిస్తూ త్వరలోనే ఈ సర్వే నెంబర్లలో ఉన్న భూమిపై పూర్తిస్థాయి సర్వే చేయించి, ఎవరు మోకాపై ఉంటే వారికి తగిన న్యాయం చేస్తానని తెలియజేశారు.

వర్గీకరణ సాధనకై దీక్ష



నవ తెలంగాణ - సిద్దిపేట

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూలై 7వ తేదీన వర్గీకరణ సాధనకై ఒకరోజు దీక్ష ఇందిరా పార్క్ వద్ద చేపట్టనున్నట్లు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కాశపాక రాజేందర్ తెలిపారు. సోమవారం దీక్షకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఒకరోజు దీక్ష చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మాదిగలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు గుడికందుల ఎల్లం, జిల్లా అధికార ప్రతినిధి కట్యూరి పరుశ రాములు, గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి గడ్డం వెంకటేష్ మాదిగ, చేర్యాల మండల అధ్యక్షులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వైద్యుని సేవలు వెలకట్టలేనివి



నవ తెలంగాణ - సిద్ధిపేట

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సిద్దిపేట హెల్పింగ్ నేచర్ గ్రూప్ సభ్యులు పట్టణంలోని వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు క్రాంతి కుమార్, చైతన్య శ్రవణ్ కుమార్, మణిదీప్, కుమారస్వామి పలువురు డాక్టర్లను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే, వైద్యుడు చికిత్స చేసి పునర్జన్మ ఇస్తాడాని, వైద్యుని సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ నేచర్ గ్రూప్ సభ్యులు శివకుమార్, శేఖర్, విజయ్, వీరేశం, నాగేందర్, ప్రకాష్, నాగరాజు, వినయ్, బాలాజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ- రాయపోల్



రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు రాక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని నాలుగు నెలల నుంచి వేతనాలు పోవడంతో వారి కుటుంబ పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని చెట్ల నర్సంపల్లి గ్రామం దుబాషి గోపి అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం చెట్ల నర్సంపల్లి వార్షిక కార్మికులకు నిత్యాసర సరుకులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు రాకపోవడంతో కుటుంబం గడవడం ఇబ్బందికరంగా ఉందని, ప్రతిరోజు ఉదయం లేచిన దగ్గర నుంచి మొదలుకొని గ్రామాలను చెత్తాచెదారం, మురికి లేకుండా శుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం వేతనాలు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు. వాళ్లే గనక లేకపోతే గ్రామాలు దుర్వాసనతో చెత్తాచెదారంతో చెత్తకుప్పలలాగా తయారవుతాయన్నారు. తన వంతు బాధ్యతగా సహృదయంతో వారికి 2 నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు, ఒక్కొక్కరికి రూ.500 చొప్పున ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్ , వేమ నర్సయ్య, స్వామి, కనకరాజు, వేమ మల్లేశం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



విద్యార్థి దశ అనేది జీవితంలో కొంత వయస్సు వరకే ఉంటుందని ఆ మధుర క్షణాలను ప్రతి ఒక్కరు నెమరు వేసుకోవాలని 1993-1994 సంవత్సర పూర్వ విద్యార్థులు మెతుకు నరసింహులు, నాగపురి రమేష్ లు అన్నారు. సోమవారం గజ్వేల్ పరిధిలో పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ ప్రతి ఒక్కరికి ఎంతో మధుర జీవితాన్ని ఇస్తుందన్నారు. అంతే కాకుండా విద్యార్థి దశలో క్రమశిక్షణ, నైపుణ్యత, సంస్కృతి, సంప్రదాయాలు, నేర్చుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను దృష్టిలో ఉంచుకొని విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు. 20 సంవత్సరాల క్రితం విద్యార్థిగా ఉన్న మేము ఆయా ఉద్యోగాల్లో వ్యాపారస్తులుగా స్థిరపడ్డామని గుర్తుకు చేసుకున్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా మాట్లాడుతూ కుటుంబ సభ్యుల వ్యక్తిగత విషయాల గురించి చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ యాదగిరి,ఎండి రఫీక్, కే ప్రవీణ్, వెంకటస్వామి, వీ. ప్రవీణ్, వెంకన్న బాలకిషన్, బి వెంకటేష్, జి ప్రవీణ్, రవీందర్, ఏ శ్రీనివాస్, చల్ల శ్రీనివాస్, రామ్ రెడ్డి, సంతోషిమాత, పద్మ, పూర్వపు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

దండోరా రజతోత్సవాలను విజయవంతం చేయాలి

- ఎమ్మార్పీఎస్‌టీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జంగపల్లి సాయిలు.

నవతెలంగాణ- రాయపోల్



జులై 7న రవీంద్రభారతి హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగ దండోరా రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జంగపల్లి సాయిలు పిలుపునిచ్చారు. సోమవారం దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్‌లో రజతోత్సవ వేడుకలు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హలో మాదిగ ఛలో హైదరాబాద్‌కు ప్రతి గ్రామం నుంచి దండోరా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. రజతోత్సవ వేడుకలలో మాదిగ మృతవీరుల కుటుంబాలకు ఘన సన్మానాలు ఉంటాయని అలాగే ఉద్యమంలో భాగంగా కేసులు, జైలు జీవితం అనుభవించిన నాయకులు కార్యకర్తలను కూడా సత్కరించుకోవడం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రతి గ్రామం నుంచి పదిమంది చొప్పున అధిక సంఖ్యలో హాజరై రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్‌టీఎస్ మండల అధ్యక్షులు మహేందర్, రాజు, శ్రీకాంత్, యాదగిరి, నవీన్, నర్సింలు, పవన్, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకోసం ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ -గజ్వేల్



రైతులు పంటనాటే సమయంలో సకాలంలో వర్షాలు కురవడం లేక రైతులు వరుణ దేవుని కరుణ కోసం చూస్తున్నారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణం లోని శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శివాలయంలో పాశం పోసి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాట్లాడుతూ సకాలంలో వర్షం కురిసి గజ్వేల్ ప్రజ్ఞపూర్ తో పాటు తెలంగాణ రాష్ట్రం అంతా సుభిక్షంగా ఉండాలని ప్రజలు పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలని కోరారు. ఎడ్ల బండి ద్వారా నడుచుకుంటూ పాండవుల చెరువు వద్దకు వెళ్లి పాండవులకు పూజలు నిర్వహించి, గ్రామదేవతలకు కొబ్బరి కాయలు కొట్టి వర్షం కురిసి అందరం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు రాజశేఖర శర్మ , నందు పంతులు, శంకర్ పంతులు,నాయకులు ఎన్సీ శ్రీను, కొమరవెల్లి శంకరయ్య, మోహన్నగారి రాజు,నాయకులు, పాత బస్తీ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలుగా ఎండీ రేష్మ

నవతెలంగాణ - కొమురవెల్లి



కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలుగా గౌరాయపల్లి గ్రామానికి చెందిన ఎండీ రేష్మ నియామకమయ్యారు. ఈ మేరకు సోమవారం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కోవా లక్ష్మి చేతులమీదుగా నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మహిళ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ రేష్మ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు.

నేడు మహాజన సభ సమావేశం

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ప్రత్యేక మహాజన సభ సమావేశాన్ని చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, అధ్యక్షతన మంగళవారం ఉదయం 10:30 నిమిషాలకు నిర్వహించనున్నట్లు సీఈవో బోయిని శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయ సేకరణ, సలహాలు స్వీకరించుటకు మహాజన సభను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మిక్కిలనేని మనుచౌదరి అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. దుబ్బాక మండలం గ్రామం లచ్చపేట గ్రామపంచాయతీ పునరుద్ధారణ సాధన సమితి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీలో విలీనం చేసిన గ్రామం లచ్చపేటను మున్సిపాలిటీ నుంచి తొలగించి గ్రామ పంచాయతీగా పునరుద్ధన చేయాలని జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పని కల్పించాలని అధిక పనులు భారం తగ్గించాలని లచ్చపేట గ్రామస్తులు ప్రజావాణిలో కోరారు. కొండపాక మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో గత ప్రభుత్వంలో 61 డబుల్ బెడ్ రూమ్ మంజూరు కాగా 41 ఇల్లు 2022 సెప్టెంబర్ 9వ తేదీ రోజు మాజీ ఆర్థిక శాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు పంపిణీ చేశారు. మిగిలిన 19 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయకుండా ఉంచారు. గ్రామంలో ఇల్లు లేని 19 నిరుపేద కుటుంబాలు గ్రామంలో వర్షాకాలం ఇతర కారణాలతో జీవనం కొనసాగిస్తున్నారు . గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఎమ్మార్వో కొండపాక విద్యుత్ శాఖ అధికారికి ఫోన్ చేసి కరెంటు బంద్ చేయించినారు. వెంటనే ఎమ్మార్వో వచ్చి తనిఖీ చేసి డబుల్ బెడ్ రూమ్‌లు గ్రామంలో మీకు మంజూరు చేయిస్తామని చెప్పి జాప్యము చేస్తున్నారు. ఖమ్మంపల్లి గ్రామస్తులు కోరారు

బెస్ట్ అవైలబుల్ స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాల నుంచి బీఏఎస్ పథకం కింద టెక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్, షుఉరీ, టైస్, బెల్ట్ రావడంలేదని అసోసియేషన్ తరపున జిల్లాలోని సిద్దిపేట పట్టణం శ్రీవాణి స్కూల్, బ్రిలియంట్ స్కూల్, వికాస్ స్కూల్ గజ్వేల్లి ప్రజ్ఞాపూర్ బెజ్జంకి వివిధ ప్రైవేట్ స్కూళ్లలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం క్రింద డబ్బులు ఇవ్వకపోవడంతో పిల్లల తల్లిదండ్రుల దగ్గర రూ.3 వేల 800 వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే డబ్బులు విడుదల చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రజావాణిలో తల్లిదండ్రులు అసోసియేషన్ తరపున అధ్యక్షులు చుంచు రమేష్, జిల్లాల ప్రధాన కార్యదర్శి సనువాల ఆనందం ప్రజావాణిలో కోరారు. ప్రజావాణి కార్యక్రమం ఆధ్వర్యంలో వినతులు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి



ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 58 ఫిర్యాదులు, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నాగ రాజమ్మ, డీఆర్డీఏ పీడీ జయదేవ్ ఆర్యా, వివిధ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేద్దాం

- వృత్తిలలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది.
- పధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి సేవలు అమోఘం.
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.
- ప్రతి ఉద్యోగుకి పదవి విరమణ తప్పనిసరి.
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర కూర రఘోత్తం రెడ్డి.



నవతెలంగాణ- రాయపోల్

ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేద్దామని ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించిన వారు జీవితంలో ఉన్నత శిఖరాలకు అధిరోహించారని ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసుకుందామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. అలాగే సమాజ మార్గదర్శనికులు ఉపాధ్యాయులేనని రాబోయే తరాలకు బంగారు భవిష్యత్‌ను అందించాలన్న ఉపాధ్యాయులతోనే సాధ్యమవుతుందని, దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మాణం అవుతుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టిపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అమ్మన భాస్కర్ రెడ్డి ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర ఎనలేనిదని ప్రభుత్వ ఉద్యోగులలో అందరికంటే ఉపాధ్యాయ వృత్తికే ప్రత్యేక గౌరవం ఉంటుందన్నారు. సమాజాన్ని నిర్మించాలంటే ఉపాధ్యాయుల చేతనే అవుతుందన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో కత్తిపోటు తప్పిన కలంపోటు తప్పదన్నారు. గ్రామస్థాయి వార్డు సభ్యుల నుంచి ప్రధాన మంత్రి, రాష్ట్రపతి వరకు చిన్న క్లర్క్, అటెండర్ స్థాయి నుంచి అత్యున్నత పదవులు అయిన ఐఏఎస్, ఐపీఎస్ పదవుల వరకు ప్రతి ఒక్కరు ఉపాధ్యాయుల చేత విద్యనభ్యసించినవారేనన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులు జన్మనిస్తే విద్య, విజ్ఞానం, క్రమశిక్షణ, వినయం జీవితంలో ఉన్నతంగా బతికే స్థాయి విలువలు అన్నీ కూడా ఉపాధ్యాయుల నేర్పిస్తారు. అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో అమ్మన భాస్కర్ రెడ్డి ఎంతో అన్యోన్యతగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో స్నేహశీలిగా ఉంటూ ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చారు. 35 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులకు విద్యాబోధన చేసి ఎంతో మంది విద్యార్థులు ప్రయోజకులు చేశారు.ఉద్యోగులకు బదిలీలు, పదవి విరమణలు తప్పనిసరిగా ఉంటాయని వారి శేషా జీవితాన్ని సమాజ నిర్మాణ సమయానికి వెచ్చించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందించిన సేవలను ఉపాధ్యాయులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మనోహర్ రావు, రాయపోల్ జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, తెలంగాణ అమరవీరుల స్మారక రూపశిల్పి రమణారెడ్డి, ఎంపీడీవో బాలయ్య, ఎంఈఓ నర్సమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లావణ్య, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కనకయ్య, టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయేందర్ రెడ్డి, టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి విద్యాసాగర్, టీపీటీఎస్ జోన్ కన్వీనర్ నరేందర్, రాంసాగర్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, బేగంపేట ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి , అనాజీపూర్ ప్రధానోపాధ్యాయులు మేరీ నిర్మల కుమారి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, నాయకులు కల్లూరి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు పోలీసుల అండ

నవతెలంగాణ-మద్దూరు



దూల్మిట్ట మండల కేంద్రానికి చెందిన తాడూరి కరుణాకర్, దివ్య ఇటీవల మృతి చెందడంతో వారి ఇద్దరి కుమారులు శివ, శశి, అనాథలయ్యారు. సిద్దిపేట సీపీ అనరాధ, ఆదేశాల మేరకు చేర్యాల సీఐ ఎల్ శ్రీను, మంగళవారం తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల ఇంటికి వెళ్లి వాళ్లకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు ఏ కష్టం వచ్చినా పోలీస్ శాఖ తరపున తమకు వీలైనంత సహాయం చేస్తామని ఆయన తెలిపారు. చదువుల విషయంలో ఏ అవసరమైన సాయం చేస్తామని ఆయన తెలిపారు. పిల్లల నానమ్మ, తాతయ్యలకు ఏ అవసరం వచ్చిన తనను సంప్రదించాలని అన్నారు. అంతకుముందు సీఐ, ఇద్దరు పిల్లలకు చదువుల కోసం నోట్ పుస్తకాలు,.పెన్నులు అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి

నవ తెలంగాణ - సిద్దిపేట



అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 2లక్షల ఉద్యోగాలకు సంభందించి కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని సిద్దిపేట నిరుద్యోగులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలపై నిరుద్యోగ జేఏసీ ఉద్యమ నాయకుడు మోతీలాల్ నాయక్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా సోమవారం సిద్దిపేట జిల్లా గ్రంధాలయంలో నిరుద్యోగులు నిరసన తెలిపారు. వీ వాంట్ జస్టిస్, డీఎస్సీని మూడు నెలలు వాయిదా వేయాలి, గ్రూప్ పోస్టులు పెంచాలని నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో ఎక్కువగా డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్న వాళ్ళ ఎక్కువగా ఉన్నారని, ఈ సారి టెట్ పాసైన వారి సంఖ్య ఎక్కువగా ఉన్నందున వారికి చదువుకునేందుకు కనీసం మూడు నెలల సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలన్నారు. గ్రూప్-2లో 2000, గ్రూప్-3లో 3000 ఉద్యోగాలు కలపాలన్నారు. గ్రూప్-1 మెయిన్స్ ఎలిజిబిలిటీ 1:100కు పెంచాలన్నారు. నిరుద్యోగ సమస్యలపై ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రస్తుత ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ స్పందించి తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి నిరుద్యోగ యువత సమస్యను పరిష్కరించాలని కోరాతానన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించని పక్షంలో పెద్ద యెత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు కుమార స్వామి, అజయ్, హరికృష్ణ, బాలరాజు, లత, విద్య మేఘమాల, లహరి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం నీళ్లను రైతులకు అందించింది మీరే

- సిద్దిపేట సాగు నీటి కల సాకారం అయింది మీ హయాంలోనే
- పదవులు శాశ్వతం కాదు... ప్రజా సేవా ఎల్లప్పుడూ ఉంటుంది..



నవతెలంగాణ - చిన్నకోదూరు

కాళేశ్వరం నీళ్లను రైతులకు రెండు పంటలకు అందించిన గొప్ప అవకాశం మీ హయాంలో జరిగిందని మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు హరీష్ రావు అన్నారు.చిన్నకూడూర్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు కీసర పాపయ్య అధ్యక్షతన సోమవారం జరిగిన సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొని పలు శాఖలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు చిన్నకోడూరు మండల పరిషత్ చివరి సర్వ సభ్యసమావేశం జరుపుకుంటున్నామనీ, మీరందరూ గత 5 సంవత్సరాలుగా కష్టపడి ప్రజలకు మీ సేవలను అందించారన్నారు. సర్పంచ్‌లు ఎంపీటీసీలు కలిసి చాలా గ్రామాల్లో సమన్వయంతో పని చేశారని చెప్పారు.

ఎన్నో అభివృద్ధి పనులు చేస్తుంటాం కానీ సాగునీరు మనకు జీవన ఆధారం అని, జీవన గతిని, పల్లెల ముఖ చిత్రాన్ని మార్చేది సాగు నీరనీ అలాంటి సాగునీరు మీరు ఈ అయిదేళ్ల కాలంలో రైతులకు అందడం మీ అదృష్టం అన్నారు.గ్రామాల్లో మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా కొన్ని పాఠశాలలు బాగుచేసుకున్నాం. అదేవిధంగా సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్‌లు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు ఇలా అనేక అభివృద్ధి పనులు మీ హయాంలో చేసుకున్నామని తెలిపారు. అభివృద్ధి అక్కడితో ఆగదు. ఎంత చేసుకున్నా ఎంతో కొంత మిగిలే ఉంటుంది. ఇంకా పనులు మిగిలే ఉంటాయని అన్నారు. పదవుల్లో ఉన్నపుడు ఎన్ని మంచి పనులు చేశామనేదే శాశ్వతంగా నిలిచిపోతుందనీ, కాబట్టి మీకు మళ్లీ ఇంకా మంచి అవకాశాలు రావలని, రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలవాలని కోరుకుంటున్నానీ అన్నారు.పదవులు ఎవరికీ శాశ్వతం కాదు, ఎవరైనా మాజీలు కావాల్సిందే. అధికారంలో ఉన్నా లేకపోయినా నా సహకారం ఎప్పటికి మీకు ఉంటుంది. ఇలాగే ఎప్పుడు మీరు ప్రజల్లో ఉంటూ, ప్రజా సంబంధాలను కొనసాగిస్తూ ఉన్నత పదవులు పొందాలని ఆశిస్తున్నానని తెలిపారు. అంతకు ముందు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ ఎస్సీ మోర్చా మెదక్ జిల్లా ఇన్చార్జిగా మంకిడి స్వామి

నవ తెలంగాణ- రాయపోల్



భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా మెదక్ జిల్లా ఇన్చార్జిగా మంకిడి స్వామిని నియమిస్తున్నట్లు బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఉత్తర్వులు వెలుపరిచారు. ఈ సందర్భంగా మంకిడి స్వామి మాట్లాడుతూ బీజేపీ ఎస్సీ మోర్చా మండల ఉపాధ్యక్షులుగా మొదలుకొని మండల అధ్యక్షులు, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు, అనంతరం అధ్యక్షులుగా వివిధ బాధ్యతలను చేపట్టి పార్టీ బలోపేతం కోసం కృషి చేసినందుకు మెదక్ జిల్లా ఎస్సీ మోర్చా ఇన్చార్జిగా నూతనంగా నియమించినందుకు చాలా గర్వకారణంగా ఉందన్నారు. బీజేపీ పార్టీ నాయకత్వం ఏ బాధ్యతలు అప్పజెప్పిన నిస్వార్థంతో పనిచేస్తానని, నాపై నమ్మకంతో నాకు మెదక్ జిల్లా ఇన్చార్జిగా నియమించిన రాష్ట్ర నాయకత్వానికి ఈ పదవికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్‌లకు ,నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. మెదక్ జిల్లాలో ఎస్సీ మోర్చా పార్టీ కార్యక్రమాలు, ఎస్సీ మోర్చా బలోపేదానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

అక్రమ అరెస్టులు చేస్తే ఉపేక్షించం

- ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్



నవతెలంగాణ-చేర్యాల

ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చకుండా అక్రమ అరెస్టులు చేస్తే ఊరుకోమని చేర్యాల ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ అన్నారు. నిరుద్యోగుల సమస్యల పట్ల ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన మోతిలాల్ నాయక్‌ను పరామర్శించడానికి వెళ్లిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరుణాకర్ మాట్లాడుతూ అమలుకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ప్రభుత్వం వచ్చి 7 నెలలు గడుస్తున్నా నిరుద్యోగుల పట్ల ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జాతీయ నాయకులు గాని తెలంగాణ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చిన మేరకు సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారని వాటికి సంబంధించిన జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు.ప్రభుత్వం అధికారంలో రాగానే ప్రతి నిరుద్యోగికి నిరుద్యోగ భృతి 4 వేలను వెంటనే అమలు చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25 వేల టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఇచ్చిన హామీలను నెరవేర్చదాక పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని, ఎటువంటి అక్రమ అరెస్టులు చేసి కేసులు పెట్టి జైల్లో పెట్టిన, భయపడే ప్రసక్తే లేదన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు అనంతుల మల్లేశం, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గూడూరు బాలరాజు, సర్పంచ్‌ల ఫోరం తాజా మాజీ అధ్యక్షుడు పెడుతల ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- రాయపోల్

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం, 50 కిలోల బియ్యం అందజేసి తన వంతు బాధ్యతగా మానవత్వాన్ని చాటుకున్నారు చెట్ల నర్సంపల్లి గ్రామానికి చెందిన యువకుడు దుబాషీ గోపి. సోమవారం దౌల్తాబాద్ మండలం చెట్ల నర్సంపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన దొడ్డి మల్లేశం కుటుంబానికి ఆర్థిక సహాయం, బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్ల నర్సంపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన దొడ్డి మల్లేశం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మల్లేశం అకాల మరణం తీవ్రంగా కలిచివేస్తుందని, ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. మల్లేశం వాళ్లది నిరుపేద కుటుంబం కావడంతో మానవత్వంతో వారి కుటుంబానికి తన వంతు సహకారంగా రూ. 2 వేలు, 50 కిలోల బియ్యం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వేమ నర్సయ్య, స్వామి, కనకరాజు, వేమ మల్లేశం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజుల నిధులు విడుదల చేయాలి



నవ తెలంగాణ - సిద్దిపేట

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ అధికారులను కోరారు. సోమవారం రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు పెండింగులో ఉన్న ఉపకార వేతనాలను విడుదల చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ మను చౌదరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడేళ్లుగా రాష్ట్రంలో పెండింగ్‌లో సుమారు రూ. 7 వేల కోట్ల స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు పెండింగులో ఉన్నాయనీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్, జిల్లా నాయకులు జక్కుల అనిరుధ్, షేక్ యాసిన్, సిద్దుల సుమన్, హేమంత్‌లు పాల్గొన్నారు.